ANN తెలుగు

Follow: @ANNTELUGU

18-03-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 106 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# తిరుమలలో తెలంగాణ గోవిందం

**ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు తిరుమలలో ప్రత్యేక దర్శనం**

**చంద్రబాబు గ్రీన్ సిగ్నల్**

**మహా:** తిరుమల శ్రీవారి వీఐపీ దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతిస్తున్నట్లు ప్రకటించింది టీటీడీ. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఒక ప్రజాప్రతినిధికి రోజుకు ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతి.. అలాగే ఒక సిఫార్సు లేఖపై 6 మందికి వీఐపీ దర్శన అవకాశం ఉంటుంది.

మిగతా 2లో

## టాప్ న్యూస్


### ఎక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా?



- రాష్ట్ర బడ్జెట్ గురించి మాట్లాడమంటే.. ఢిల్లీ మూటల గురించి మాట్లాడుతున్నారు
- సీఎంపై మాజీమంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు
- బీజేపీ నేతల బాగోతాలు నా దగ్గర ఉన్నాయి
- పదేళ్ళు అధికారంలో ఉన్నాం.. మాకు తెలియదా

02


### తెలంగాణలో జనసేన, టీడీపీతో పొత్తు బీజేపీకే నష్టం



- విస్తరణ జరిగితే కొండా, జూపల్లి, తుమ్మల పదవులు పోతాయ్
- బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02

### బీసీ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు



- బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధం
- ఆ మూడు అమలు చేయాలని హరీష్ డిమాండ్

02



### మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా?

- రాజీవ్ యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలిపేందుకు ప్రభుత్వం కృషి

వివరాలు 3లో




### అమెరికాలో రోడ్డు ప్రమాదం

ముగ్గురు తెలుగువారు దుర్మరణం

కారును ఢీకొట్టిన ట్రక్కు

వివరాలు 3లో



# బీసీలకు 42% రిజర్వేషన్లు

"'కేసీఆర్‌కు, బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా.. మనందరం వీలైనంత త్వరగా ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం శాసనసభలో బీసీ బిల్లుపై మాట్లాడిన బిల్లుకు ఆమోదం పలికి సహకరించిన వారికి ధన్యవాదాలు సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు తాను నాయకత్వం వహిస్తానని ఈ సభా నాయకుడిగా మాటిస్తున్నానన్నారు.

- మహా, హైదరాబాద్

## విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో అమలు

## ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ

చారిత్రాత్మక అడుగు..బీసీ రిజర్వేషన్ల సాధనకు నేను నాయకత్వం వహిస్తా

అందరం కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గరకు వెళ్దాం

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అపాయింట్ మెంట్ ఇప్పించాలి

బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ఎంఐఎం సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ | అఖిలపక్షానికి అపాయింట్ మెంట్ ఇవ్వండి**

03

# చిక్కుల్లో కాజల్ అగర్వాల్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో చందమామ


## చర్యలు తీసుకుంటారా?

### సజ్జనార్‌కు వీడియోలతో ట్యాగ్ చేస్తున్న నెటిజన్లు

### పెద్దోళ్ళను టచ్ చేయరా.. అంటూ ప్రశ్నలు

**హైదరాబాద్, మహా:** టాలీవుడ్ లో అగ్రహీరోలందరి సరసన నటించిన చందమామ కాజల్ అగర్వాల్ ఇపుడు చిక్కుల్లో పడింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేస్తున్న వారిపై.. పోలీసులు కొరడా ఝుళిపిస్తూ పలువురిపై కేసులు నమోదుచేస్తున్న నేపథ్యంలో.. ఈ కాజల్ అగర్వాల్ ప్రమోషనల్ వీడియోను నెటిజన్లు బయటపెట్టి.. చట్టం అందరికీ ఒకటే అయితే చర్యలు తీసుకోండి సారూ అంటూ నెటిజన్లు ట్వీట్లమోత మోగిస్తున్నారు.

మిగతా 2లో





## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు

టేస్టీ తేజ, విష్ణుప్రియ మరో 11 మందిపై కేసులు నమోదు

కేసులు నమోదు చేస్తామని గతంలోనే హెచ్చరించిన ఐపీఎస్ అధికారి సజ్జనార్

వివరాలు 2లో



## తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాలు విడుదల

581 పోస్టులు.. 574 మంది ఎంపిక

వివరాలు 3లో



## గతం కన్నా అధికంగా వరిసాగు

అందువల్లనే సాగు నీటి సమస్య

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్
- చాపల పులుసు వాసన ఏంటో నాకు తెలియదు
- నేను నాన్ వెజ్ మాని ఐదేళ్ళవుతోంది

03

# గోడలు దూకడం కేటీఆర్‌కు అలవాటు

**ఫోన్ ట్యాపింగ్ తో ఎదుటివారి రహస్యాలు విన్నారు**

**సెల్ఫ్ డ్రైవింగ్ గురించి ఆయనకే బాగా తెలుసు**

**కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ ధ్వజం**

**హైదరాబాద్, మహా :** గోడలు దూకడం కేటీఆర్ కు అలవాటని, ఆ అలవాట్లే అందరికీ ఉంటాయని ఆయన అనుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ ధ్వజమెత్తారు. సోమవారం మీడియా చిట్ చాట్ లో పలు విషయాలపై ఆమె మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఎదుటివారి రహస్యాలు తెలుసుకోవడమే కేటీఆర్ పని అని అన్నారు. సెల్ఫ్ డ్రైవింగ్ గురించి కేటీఆర్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదన్నారు. కేబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉండదన్నారు.

మిగతా 2లో



# ముందు నోటీసులు.. ఆ తర్వాత సెటిల్‌మెంట్లు..

**హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు**

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)పై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

మిగతా 2లో



# బీసీలకు 42% రిజర్వేషన్లు

**హైదరాబాద్, మహా:** 'కేసీఆర్‌కు, బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా.. మనందరం వీలైనంత త్వరగా ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం శాసనసభలో బీసీ బిల్లుపై మాట్లాడిన బిల్లుకు ఆమోదం పలికి సహకరించిన వారికి ధన్యవాదాలు సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు తాను నాయకత్వం వహిస్తానని ఈ సభా నాయకుడిగా మాటిస్తున్నానన్నారు.



**రాహుల్ ఆదేశాల మేరకు కులగణన**

బిల్లు పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు కులగణన చేశాం..

ఫిబ్రవరి 4వ తేదీ 2024 నాడు క్యాబినెట్లో తీర్మానం చేశాం.. మూడు కోట్ల 58 లక్షల మంది సర్వేలో పాల్గొన్నారు.. సర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు.. 75 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కోరుతూ అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.. బిల్లు ఆమోదానికి సహకరించిన సభ్యులకు అభినందనలు తెలిపారు ముఖ్యమంత్రి. కలిసి కట్టుగా మనం ఉన్నామని సమాజానికి సంకేతం ఇచ్చాం.. అలాగే, గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ఉపసంహరించుకున్నామని అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, లీగల్ గా ఇబ్బంది అవుతుంది కాబట్టి గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటి నివేదిక పంపుతున్నాం.. రిజర్వేషన్ పెంచాలని.. బలహీన వర్గాలకు అండగా ఉండాలని మేం ఈ నిర్ణయం తీసుకున్నాం.. అందుకే ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తున్నాం.. చట్టబద్ధత కోసం ఇవాళ సభలో బిల్లులు ప్రవేశ పెట్టాం.. ఏ వివాదాలకు పోకుండా.. బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. సభా నాయకుడిగా రిజర్వేషన్ సాధనకు నాయకత్వం వహిస్తాను.. కేసీఆర్ కి విజ్ఞప్తి చేస్తున్నాను.. సభకు రండి.. అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి పోదాం.. చట్టాలు మనకు అనుకూలంగా రాసుకున్నవే.. 42 శాతం రిజర్వేషన్లు అమలు తీసుకొద్దామన్నారు. ప్రధాని దగ్గరికి పోదాం.. వీలైనంత తొందరగా... ప్రధానినీ అపాయింట్మెంట్ అడుగుతాం.. బీజేపీ ఎమ్మెల్యేలు, కిషన్ రెడ్డి ద్వారా ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఫిక్స్ చేయించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాహుల్‌ను కూడా కలుద్దాం

ఇక, రాహుల్ గాంధీని కలిసే విషయం మా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీసుకుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. సుప్రీం కోర్టు, జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్ ఇవ్వలేమన్నది.. అందుకే తెలంగాణలో సర్వే చేశాం లెక్కలు నూటికి నూరు శాతం కరక్టే.. బలహీన వర్గాలు 56.3 శాతం జనాభా ఉంది.. ఇవాళ తీర్మానం కాదు చట్టం చేశాం.. కామారెడ్డి తీర్మానానికి మేం కట్టుబడి ఉన్నాం.. బీసీలు పాలితులు కాదు... పాలకులు అవ్వాలి అని కోరారు. అందుకు మేం కృషి చేస్తున్నాం.. మాకు వచ్చిన నాలుగు ఎమ్మెల్సీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి అవకాశం కల్పించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# చిక్కుల్లో కాజల్ అగర్వాల్

(మొదటి పేజీ తరువాయి)

బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్స్ పై రచ్చ జరుగుతున్న క్రమంలో కాజల్ గతంలో బెట్టింగ్ యాప్ ని ప్రమోట్ చేస్తున్న వీడియో బయట పడింది. దీంతో ఓ నెటిజన్ ఈ వీడియోను వీసీ సజ్జనర్ కి ట్యాగ్ చేస్తూ సెలబ్రెటీలకు సామాన్యుడికి ఎప్పుడూ ఈ పక్షపాతం ఎందుకు అని ట్వీట్ చేశాడు.

**రూల్స్ అందరికీ ఒకేలా ఉండవా సారూ?**


రూల్స్ సామాన్యులకేనా.. సెలెబ్రెటీలకు కూడానా? వాళ్ళను మీరు అరెస్ట్ చేయగలరా? అంటూ ఈ యాప్స్ ప్రమోటర్స్ పై ఉక్కుపాదం మోపిన ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కు సవాల్ విసిరాడు ఓ నెటిజన్. ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ రాష్ట్రంలో ఎంతో మంది యువత చావులకు కారణమైన బెట్టింగ్ యాప్స్ పై ఉక్కుపాదం మోపుతున్నారు. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారికి దడపుట్టిస్తున్నారు. ఇప్పటికే ఇన్ ఫ్లూయన్సర్ల పేరుతో బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న పలువురు యూట్యూబర్లపై యాక్షన్ తీసుకున్నారు.

**కాజల్ బెట్టింగ్ యాప్ వీడియో**

ఈ క్రమంలో తాజాగా హీరోయిన్ కాజల్ గతంలో బెట్టింగ్ యాప్ ని ప్రమోట్ చేస్తున్న వీడియో బయట పడింది. దీంతో ఓ నెటిజన్ ఈ వీడియోను వీసీ సజ్జనర్ కి ట్యాగ్ చేస్తూ సవాల్ విసిరాడు. ఇప్పుడు కాజల్ అగర్వాల్ ని అరెస్ట్ చేయగలరా? సెలబ్రెటీలకు సామాన్యుడికి ఎప్పుడూ ఈ పక్షపాతం ఎందుకు? అంటూ ఎక్స్ లో ట్వీట్ చేశాడు. మరి దీనిపై వీసీ సజ్జనార్ ఎలా స్పందిస్తారో చూడాలి. సైబర్ నేరాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది.

**ఇప్పటికే పలువురిపై కేసులు**

ఇప్పటికే హర్ష సాయి, సన్ని యాదవ్, లోకల్ బాయ్ నానిలపై కేసులు నమోదవగా.. త్వరలోనే పరేషాన్ బాయ్స్, వినయ్ కుయ్యా, బిగ్ బాస్ విజేత పల్లవి ప్రశాంత్ పైనా కేసులు పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యువత జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ పై సీరియస్ ఫోకస్ పెట్టిన సజ్జనార్ తరచూ సోషల్ మీడియాలో వీటికి సంబంధించిన అవగాహన కలిగించే వీడియోలను కూడా షేర్ చేస్తుంటారు. బెట్టింగ్ యాప్ లు కేవలం ఒక వ్యక్తిగత ప్రమాదం మాత్రమే కాదు. దేశ భవిష్యత్తును క్షీణింపజేస్తుందని తెలిపారు. ఎవరైనా బెట్టింగ్ యాప్ ల వల్ల నష్టపోతే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గత ఏడాదికాలంలో వందలమంది బెట్టింగ్ యాప్ ల ఊబిలోకి వెళ్ళి అప్పులపాలైన బలవన్మరణాలకు పాల్పడ్డ దారుణ ఘటనలు ఎన్నో జరిగాయి.




## బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్లు

### టేస్టీ తేజ, విష్ణుప్రియ మరో 11 మందిపై కేసులు నమోదు

### కేసులు నమోదు చేస్తామని గతంలోనే హెచ్చరించిన ఐపీఎస్ అధికారి సజ్జనార్

**మహా :** యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్‌లను వేదికగా చేసుకొని కొంతమంది యూట్యూబర్స్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. దీనిపై మొదటి నుంచి కూడా టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వ్యతిరేకంగా పోరాడుతున్నారు. దీనిలో భాగంగానే తాజాగా 11 మంది యూట్యూబర్లపై కేసులు నమోదు చేశారు సిటీ పోలీసులు. వారిలో ముఖ్యంగా హర్షసాయి, విష్ణుప్రియ, రీతు చౌదరి, ఇమ్రాన్ ఖాన్ వంటి వారు ఉన్నారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ డబ్బులు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. వారిలో హర్షసాయి, విష్ణుప్రియ, రీతు చౌదరి, టేస్టీ తేజ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), కిరణ్ గౌడ్‌తో పాటు మొత్తం 11 మందిపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. వారిపై 318(4) బీఎన్ఎస్, 3, 3(ఏ), 4 టీఎస్ జీఏ, 66 డి ఐటీఏ యాక్ట్ 2008 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ బారిన పడి ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయితే ఈ యాప్స్‌ను కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌లు ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వీరిపై ఐపీఎస్ అధికారి, టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి.. అమాయకులను నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఇటీవల ప్రకటించిన సజ్జనార్ తాజాగా సిటీ పోలీసులు 11 మంది యూట్యూబర్లపై కేసులు నమోదు చేశారు. ఇటీవల హర్షసాయి ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను సజ్జనార్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పై సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత దీనిపై అందరు కలిసి పోరాడాలని పిలుపును ఇచ్చారు. దీనికి చాలా మంది మద్దతు కూడా పలికారు. బెట్టింగ్ యాప్స్‌లో అప్పుల పాలైన వారు రోడ్ల మీదకు వస్తుండగా కొందరు అప్పులు తీర్చే మార్గాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో లక్షల్లో సంపాదిస్తున్న ఇన్ ఫ్లుయెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను, గేమింగ్ యాప్స్‌లను ప్రమోట్ చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు.

# ముందు నోటీసులు.. ఆ తర్వాత సెటిల్‌మెంట్లు..

### హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు



(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా ముందుగా నోటీసులు ఇచ్చి ఆ తర్వాత లావాదేవీలు నడుపుతున్నట్లు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు శాసనసభకు వచ్చిన ఆయన.. అక్కడ మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఈ క్రమంలో హైడ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఫోన్ చేస్తే.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కాల్ లిఫ్ట్ చేయడం లేదని.. ఏమాత్రం రెస్పాండ్ కావటం లేదని అన్నారు. ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తినైన తనకే స్పందించకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని అన్నారు. హైదరాబాద్ ఖాజాగూడలోని కొత్తకుంట సమీపంలో వంశీరాం బిల్డర్లు చేపట్టిన నిర్మాణాల విషయంలో హైడ్రా తీరుపై అనిరుధ్ విమర్శలు ఇటీవల గుప్పించారు. ఈ క్రమంలో తాజాగా ఆయన హైడ్రాపై సంచలన కామెంట్స్ చేశారు. గత కొద్దిరోజులుగా హైడ్రాపై ఆరోపణలు వినబడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి.

# ఎక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా?

### రాష్ట్ర బడ్జెట్ గురించి మాట్లాడమంటే.. ఢిల్లీ మూటల గురించి మాట్లాడుతున్నారు

### సీఎంపై మాజీమంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

### బిజెపి నేతల బాగోతాలు నా దగ్గర ఉన్నాయి

### పదేళ్ళు అధికారంలో ఉన్నాం.. మాకు తెలియదా?

**హైదరాబాద్, మహా :** బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించడం లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సోమవారం మీడియాతో చిట్ చాట్ చేసిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నాడు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలవదా? సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయి. పదేళ్ళు అధికారంలోకి ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసు అని కేటీఆర్ పేర్కొన్నారు.



### తెలంగాణలో జనసేన, టీడీపీతో

# పొత్తు బీజేపీకే నష్టం

**హైదరాబాద్, మహా :** ఎపుడూ సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఆర్మూరు బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జనసేన, టీడీపీతో పొత్తు కడితే బీజేపీకి నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుతుందన్నారు. ఇదే సమయంలో రాజాసింగ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణ ప్రజలకు పాత ఇనుప సామాను అంటే ఎవరో బాగా తెలుసు అంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తెలంగాణలో కూటమి గురించి బీజేపీ హైకమాండ్ ఆలోచన చేయవద్దు. జనసేన, టీడీపీతో కలిసి వెళ్తే బీజేపీ నష్టం జరుగుతుంది. అంతరాష్ట్ర వ్యవహారాల్లో ఇబ్బంది అవుతుంది. బీఆర్ఎస్ లాంటి పార్టీలకు లబ్ధి జరుగుతుంది. కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుతోందన్నారు.

**ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లను పెట్టాలి**

రాజాసింగ్ కామెంట్స్ స్పందిస్తూ..'తెలంగాణ ప్రజలకు పాత ఇనుప సామాను అంటే అందరికీ తెలుసు. పార్టీ అంతర్గత వ్యవహారాలు వేదికలపై కాకుండా ఎవరికి చెప్పాలో వారికి చెప్పాలి. రాజాసింగ్ తెలంగాణ బీజేపీకి ఆస్తి వంటి నాయకులు. ప్రధాని మోదీకి ఇక్కడ ఏం జరుగుతుందో పిన్ టూ పిన్ రిపోర్ట్ వెళ్తుంది. అధిష్ఠానం అంతా గమనిస్తోంది.



పార్టీకి మంచి జరిగేది నలుగురిలో చెప్పాలి.. చెడు జరిగేది అధిష్ఠానం చెవిలో చెప్పాలి. పార్టీ ప్రెసిడెంట్‌గా ఈటల, అరవింద్, రామచందర్ రావు, డీకే అరుణ, రఘునందన్ రావు ఎవరో ఒకరు అవుతారు. అధ్యక్షుడితో పాటు ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు పెడితే బాగుంటుంది. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో పార్టీ బలోపేతం కోసం ప్రత్యేకంగా ఇంచార్జ్‌లను పెట్టాలి. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ప్రక్షాళన చేస్తారని వినిపిస్తోంది. అదే జరిగితే కొండా సురేఖ, తుమ్మల, జూపల్లి మంత్రి పదవులు పోతాయి అంటున్నారు అని ఆసక్తికర కామెంట్స్ చేశారు.

# తిరుమలలో తెలంగాణ గోవిందం

### ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు తిరుమలలో ప్రత్యేక దర్శనం

### చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 24 నుంచి ఈ విధానం అమలు చేయనుంది టీటీడీ. వీఐపీ బ్రేక్ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను ఆది, సోమవారాల్లో మాత్రమే స్వీకరించనుంది టీటీడీ. విఐపి బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలపై ప్రతి సోమ, మంగళవారం శ్రీవారి దర్శనం ఉండనుంది. బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలను ఒక రోజు ముందుగానే తిరుమల కొండపైనే ఉన్న టీటీడీ కార్యాలయం కౌంటర్లలో ఇవ్వాల్సి ఉంటుంది. అదే విధంగా రూ. 300 ప్రత్యేక దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించనుంది టీటీడీ. అదే రోజు శ్రీవారి దర్శనం భాగ్యం ఉండనుంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టీటీడి ఈ మేరకు నిర్ణయించింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకరించవలసిందిగా కోరింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై దర్శనం కల్పించాలన్న డిమాండ్లు కొంత కాలంగా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రజాప్రతినిధులు వార్నింగ్స్ కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే టీటీడీ పాలకమండలి ఈ నిర్ణయం తీసుకున్నది.



### గోడలు దూకడం

# కేటీఆర్‌కు అలవాటు

### ఫోన్ ట్యాపింగ్ తో ఎదుటివారి రహస్యాలు విన్నారు

### సెల్ఫ్ డ్రైవింగ్ గురించి ఆయనకే బాగా తెలుసు

### కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నా.. కౌన్సిల్ నుంచి అవకాశం ఇస్తారా లేదో చూడాలన్నారు. కౌన్సిల్‌లో చాలా మంది సీనియర్లు ఉంటారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. త్వరలో ఏపీ సీఎం చంద్రబాబును కలుస్తానని, తిరుపతిలో తెలంగాణ మంత్రుల లేఖలు అనుమతించాలని కోరుతానన్నారు.

**టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు**

టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట బోర్డు ఉండాలని చట్ట సవరణ చేశామని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉంటుందని కొండా సురేఖ అన్నారు. యాదగిరిగుట్ట బోర్డు ప్రభుత్వ నియంత్రణలో ఉంటుందన్నారు. వివాదాలు సృష్టించేలా బీజేపీ సభ్యులు మాట్లాడుతున్నారన్నారు. ఆర్కియాలజీ, దేవాదాయ, టూరిజం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లు యూనిట్ గా చేస్తేనే టెంపుల్ టూరిజం పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకుండా పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయడం సాధ్యం కాదన్నారు. తనకు పురాతన ఆలయాల అభివృద్ధి కోసం రోజు దరఖాస్తులు వస్తున్నాయన్నారు.




# బీసీ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

### బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధం

### ఆ మూడు అమలు చేయాలని హరీష్ డిమాండ్

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి విపక్ష బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ''విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు వారికి అందినప్పుడు ఆ వర్గాలు చాలా సంతోషపడతాయి. వారికి ఆ ఫలితాలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం..రాష్ట్ర శాసనసభలో మనం బిల్లు ఏర్పాటు చేయడంతో పాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని తెలుపుతున్నాను'' అని హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 'లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు.. ఆయన వెనకాల 100 మంది ఎంపీలు కూడా ఉన్నారు.. ఈ బిల్లు కోసం రాహుల్ గాంధీ గట్టిగా పూనుకోవాలి' అని హరీష్ రావు సూచించారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించారు. అంతేకాదు.. మొట్టమొదటిసారిగా దేశంలో గౌడ కులస్థుల కోసం మద్యం షాపుల్లో రిజర్వేషన్ సైతం తెచ్చారని అన్నారు. 'రేపు బడ్జెట్ పెడుతున్నారు కాబట్టి బీఆర్ఎస్ పార్టీ పక్షాన మూడు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట పెడుతున్నాం.. ఎలాంటి బేషజాలకు పోకుండా ఆ మూడు అంశాలను బడ్జెట్‌లో చేర్చాలని కోరుతున్నాం' అని తెలిపారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.. క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలి.. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. ఇచ్చిన మాట ప్రకారం బీసీ సబ్ ప్లాన్‌ను చేర్చండి అని హరీష్‌రావు రిక్వెస్ట్ చేశారు. ఇందు కోసం బడ్జెట్లో రూ.20,000 కోట్ల నిధులు పెట్టాలని సూచించారు. మేం చేసిన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు అనుమతి అవసరం లేదని, వాటిని వెంటనే అమలునకు చర్యలు తీసుకోవాలని కోరారు.





# భారత్ దెబ్బకు పాకిస్థాన్ అంచనాలు గల్లంతు

## ఏకంగా రూ. 740 కోట్లు లాస్

**హైదరాబాద్, మహా:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వల్ల పాకిస్థాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్ ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది. అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్‌షిప్‌లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి.

### ఫీజులు కట్?

పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.

# మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా?

## రాజీవవ యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలిపేందుకు ప్రభుత్వం కృషి

**హైదరాబాద్, మహా:** నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**గత ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడింది**

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగింది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది.



**మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా?**

నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం" అని సీఎం అన్నారు.

**స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది" అని భట్టి అన్నారు.

**'రాజీవ్ యువ వికాసం'.. ఎవరి కోసం.. ఎందుకు?**

'రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.

కేటగిరి 1 కింద రూ.లక్ష వరకు రుణం.. 80 శాతం రాయితీ

కేటగిరీ2 కింద రూ.2 లక్షల వరకు సాయం.. 70 శాతం రాయితీ

కేటగిరీ3 కింద రూ.3 లక్షల వరకు సాయం.. 60 శాతం రాయితీ ఇవ్వనుంది.

## నాటి గులాబీ జెండా పదిలంగా ..

# పునరావిష్కరణ చేసిన కేసీఆర్

### ఉద్యమ జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తున్న గులాబీదళపతి

### పెద్దిసుదర్శన్ రెడ్డికి అభినందన




**గజ్వేల్, మహా:** నాటి ఉద్యమ జ్ఞాపకాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి గుర్తుచేసుకున్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన రెండు నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ ఆ ఎన్నికల్లో అభ్యర్థులను నిలిపింది. దాంతో పార్టీకి తెలంగాణ సమాజం బ్రహ్మరథం పట్టింది. ఏకంగా 82 మంది జెడ్పీటీసీలు జయకేతనం ఎగురవేశారు. ఆ ఎన్నికల్లో నర్సంపేట, నల్లబెల్లి స్థానం నుంచి జెడ్పీటీసీగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. ఆయన విజయం సాధించారు. కాగా.. ఆ సందర్భంలో ప్రచార బ్యానర్‌ను క్లాత్ మీద బ్రష్‌తో రాయించారు. అయితే.. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో సోమవారం పార్టీ అధినేత కె చంద్రశేఖర్ రావుతో దానిని పునరావిష్కరణ చేయించారు. నాటి బ్యానర్‌ను భద్రపరిచి ఉద్యమ సందర్భాన్ని మరోసారి స్మరించుకునేలా చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి బృందాన్ని అధినేత కేసీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ సీనియర్ నేత గ్యాదరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## జానారెడ్డి- కేటీఆర్ మధ్య ఆత్మీయ సంభాషణ

### అసెంబ్లీ వేదికగా..

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో సోమవారం రాత్రి ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. సభ వాయిదా అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ నేత కేటీఆర్.. అక్కడే ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని 'హలో అంకుల్' అంటూ పలకరించారు. కాసేపు వారి ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ కొనసాగింది. 'ఆరోగ్యం ఎలా ఉంది అంకుల్' అని కేటీఆర్ అడగగా.. 'నా ఆరోగ్యం బాగుంది.. నా ఏజ్ ఎంత ఉంటుందో తెలుసా' అని జానారెడ్డి అడిగారు. దీనికి '70 పైనే ఉండవచ్చు' అని కేటీఆర్ అనగా.. '79 ఏళ్లు పూర్తయ్యాయి' అని జానారెడ్డి అనడంతో వారిమధ్య నవ్వులు విరిసాయి. ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తున్నారని జానారెడ్డి ని కేటీఆర్ అన్నారు. అనంతరం మా జానారెడ్డితో ఫోటో దిగుతాను అని.. ఇరువురు ఫోటో దిగి అక్కడి నుంచి వీడ్కోలు పలికారు. ఈ ఫొటో, వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం కోసం జానారెడ్డి అసెంబ్లీకి వచ్చారు.

# డికె అరుణకు సీఎం రేవంత్ ఫోన్

### అగంతకుడి చొరబాటుపై ఆరా.. భద్రత పెంచమని కోరిన ఎంపీ

**హైదరాబాద్, మహా:** తన ఇంట్లోకి ఆగంతుకుడు చొరబడిన విషయం తెలుసుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేశారని మహబూబ్ నగర్ ఎంపీ, బీజేపీ నేత డీకే అరుణ తెలిపారు. తనకు ఎవరి పైనా అనుమానం లేదని ఆమె వెల్లడించారు. తన వద్ద పని చేసిన వారు అని తాను అనుకోవడం లేదని ఆమె అన్నారు. ఆగంతుకుడు తమ ఇంట్లో ఏమీ ముట్టుకోకుండానే వెళ్లిపోయాడని చెప్పారు. రాజకీయంగా తనపై కక్ష కట్టి ఎవరైనా పంపించారో తెలియదని ఆమె అన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని వెల్లడించారు. దర్యాప్తు పూర్తయితే గానీ ఏం జరిగిందో స్పష్టత వస్తుందని తెలిపారు. తనకు భద్రత పెంచమని ముఖ్యమంత్రిని కోరానని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెల్లవారుజామును గం.3.28 నిమిషాలకు ఇంటి వెనుక గోడ దూకి లోనికి వచ్చాడని, కిటికీని తెరిచి లోపలకు వచ్చాడని చెప్పారు. లోనికి వచ్చాక కెమెరాలను ఆపివేశాడని ఆమె వెల్లడించారు. దాదాపు గంటన్నర పాటు ఇంట్లోనే ఉన్నాడని చెప్పారు. కొన్ని కెమెరాలను ఆపివేసినప్పటికీ, మరికొన్ని కెమెరాలు ఆన్‌లోనే ఉన్నాయని చెప్పారు. సాధారణంగా దొంగతనానికి వచ్చిన వ్యక్తి ఏదైనా తీసుకుపోతాడని, కానీ ఆగంతుకుడు ఏమీ తీసుకుపోలేదని తెలిపారు. కాబట్టి ఆ వ్యక్తి ఎందుకు వచ్చాడో విచారణలో తేలుతుందని అన్నారు.



## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం

### మంత్రి పొన్నం ఆధ్వర్యంలో బీసీ ఎమ్మెల్యేల సమావేశం

### స్వీట్లు తినిపించుకున్న కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, మహా:** బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడటం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యలో సమావేశమైన బీసీ ఎమ్మెల్యేలు తర్వాత మీడియా పాయింట్ వద్ద స్వీట్లు పంచుకుని సంబురాలు చేశారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారని అన్నారు. న్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



## గతం కన్నా అధికంగా వరిసాగు

### అందువల్లనే సాగు నీటి సమస్య

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్
- చాపల పులుసు వాసన ఏంటో నాకు తెలియదు
- నేను నాన్ వెజ్ మాని ఐదేళ్ళవుతోంది

**హైదరాబాద్, మహా:** గతం కన్నా అధిక విస్తీర్ణంలో రాష్ట్రంలో వరి సాగు చేశారని ఫలితంగానే సాగునీటి సమస్య ఏర్పడిందని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. రబీలో అత్యధికంగా వరి సన్న రకాలు వేశారని, దానివల్ల సీజన్ 20 రోజులు పెరిగిందని, సాగు నీటి సమస్య తలెత్తిందన్నారు. నదీజలాలు తగ్గటం, గ్రౌండ్ వాటర్ తగ్గి బోర్లు బావులు ఎండిపోయాయని, వ్యవసాయ శాఖ పరంగా ప్రచారం చేసినా.. రైతులు వరి వైపే మొగ్గు చూపించారన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. విజయవాడ పోయి చంద్రబాబు పెట్టిన చాపల పులుసు తిన్న అని హరీష్ రావు అంటున్నాడని, తాను నాన్ వెజ్ తినక ఐదు సంవత్సరాలు అవుతోందన్నారు. చాపల పులుసు వాసన ఏంటో తనకు తెలియదన్నారు. ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ అడుగుతుంటే.. ఇంకా ప్రిపేర్ అవుతుందంటున్నారని, ఇవ్వడం లేదన్నారు. రిపోర్ట్ ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు.

## తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాలు విడుదల

### 581 పోస్టులు.. 574 మంది ఎంపిక

**హైదరాబాద్, మహా:** తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రొవిజనల్ సెలక్షన్ లిస్ట్‌ను టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. 581 పోస్టులకు పరీక్షలు నిర్వహించగా 574 మంది ఎంపికైనట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. పూర్తి సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది. 2022 డిసెంబర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళాశిశు సంక్షేమశాఖల పరిధిలోని వసతి గృహాల్లో 562, శిశు సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. 2024 జూన్ 24 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 82,873 మంది హాజరవగా ఇటీవలే కమిషన్ ఫలితాలను వెల్లడించింది. అయితే తాజాగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసి తుది ఫలితాలను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఎస్సీ సంక్షేమశాఖ పరిధిలో 298 పోస్టులున్నాయి. బీసీ సంక్షేమశాఖలో గ్రేడ్2 మొత్తం 140 పోస్టుల్లో ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 87 ఉద్యోగాలున్నాయి. పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహాల్లో 14, ప్రీమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 26, పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహాల్లో 13 ఖాళీలు ఈ నోటిఫికేషన్ తో భర్తీ కానున్నాయి.





## భట్టి విక్రమార్క నేతృత్వంలో

# డీలిమిటేషన్ పై భేటీ

### తమిళనాడుకు తెలంగాణ డెలిగేషన్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ కాంగ్రెస్ కీలక నేత, మాజీ మంత్రి జానారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో అసెంబ్లీ ప్రాంగణంలో డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం జానారెడ్డి మీడియాతో మాట్లాడారు. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు చెప్పాయి.. ఇది ప్రాసెస్‌లో ముందడుగు అని జానారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలు ఇంకా ఇంకా కొనసాగుతాయని చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఆ రాష్ట్రంలో జరుగబోయే మీటింగ్‌కు తెలంగాణ డెలిగేషన్ వెళుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు ఉంటారని వెల్లడించారు. పార్టీల గైర్హాజరు తాత్కాలికమే.. భవిష్యత్తులో అన్ని కలిసి వస్తాయని కీలక వ్యాఖ్యలు చేశారు.





# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురు తెలుగువారు దుర్మరణం

### కారును ఢీకొట్టిన ట్రక్కు

**మహా :** అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలుగువారు మృతిచెందారు. భారత కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు ప్రమాదం జరిగింది. టేకులపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ఆయన భార్య మాజీ సర్పంచ్ పవిత్రాదేవికి ఇద్దరు కుమార్తెలున్నారు. రెండో కుమార్తె ప్రగతి రెడ్డికి సిద్దిపేటకు సమీపంలోని బక్రి చెప్యాలకు చెందిన రోహిత్ రెడ్డితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులున్నారు. రోహిత్‌రెడ్డి తల్లి సునీత కూడా వారితో పాటే అమెరికాలో ఉంటున్నారు. సోమవారం రోహిత్ రెడ్డి తన భార్య ప్రగతి రెడ్డి (35), తల్లి సునీత రెడ్డి (56), ఇద్దరు కుమారులతో కారులో షాపింగ్‌కు బయలుదేరారు. వారు ప్రయాణిస్తుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ ట్రక్కు కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రగతి రెడ్డి, సునీత రెడ్డి, అర్విన్ (8) ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో కారు నడుపుతున్న రోహిత్ రెడ్డి, అతని చిన్న కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో టేకులపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. సమాచారం తెలిసిన వెంటనే ప్రగతిరెడ్డి తల్లిదండ్రులు మోహన్‌రెడ్డి, పవిత్రాదేవి అమెరికాకు బయల్దేరారు. మృతులకు ఫ్లోరిడాలోనే దహన సంస్కారాలు చేస్తామని కుటుంబసభ్యులు తెలిపారు.


# జిల్లాలకు కేటీఆర్

- పాతికేళ్ళ ఉత్సవానికి సమరసన్నాహం
- 20 నుండి రాష్ట్రవ్యాప్త పర్యటనలు
- 20న సూర్యాపేట.. 23న కరీంనగర్ క్యాడర్ తో ప్రత్యేక సమావేశాలు

**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సంబురాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రాల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారు. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలు ప్రజాప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశం జరిగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా వరంగల్‌లో లక్షలాది మంది పాల్గొనన్న భారీ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించనున్నట్లు పార్టీ ప్రకటించింది. పార్టీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు, సంబరాలను నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించబడింది. ఈ నేపథ్యంలో ఈనెల 20న సూర్యాపేట జిల్లా కార్యకర్తలతో, 23న కరీంనగర్ జిల్లా నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించనున్నారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంతో పాటు, పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో తెలంగాణ సమాజంతో బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకున్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సమావేశాల సందర్భంగా మరోసారి గుర్తుచేసుకోనున్నారు.

EDITORIAL
సంపాదకీయం

# ఆ కుటుంబం అవినీతి సొమ్ము కక్కించడమెలా ?



'ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల ఊబిలోకి కేసీఆర్ కుటుంబం నెట్టి వేసింది.8.29 లక్షలా కోట్ల అప్పు మా నెత్తి మీద వేసి పోయారు. అందులో లక్ష కోట్లను ఆయన కుటుంబమే దోచుకుంది'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 16 న స్టేషన్ ఘంపూర్ సభలో అన్నారు.

''కేసీఆర్ మీ నుంచి దోచుకున్న డబ్బును సంక్షేమం రూపంలో మీకు పంచనున్నాం.దొరల పాలన నుంచి విముక్తి పొంది ప్రజాపాలనను ఏర్పాటు చేసుకుందాం. దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు

> **"టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్రీయ సంఘ్ పరివార్. బీజేపీ బీ టీమ్ గా కేసీఆర్ పనిచేస్తున్నారు. బీజేపీకి,ఆర్ఎస్ఎస్‌కు,సంఘ్ పరివార్‌కు టీఆర్ఎస్ మద్దతు ఉంది" అని రాహుల్ గాంధీ 2018 ఎన్నికల ప్రచారంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆ ఆరోపణ చేసినా, చేయకపోయినా ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాన్ని రుజువు చేస్తున్నట్టు కొందరు పరిశీలకులంటున్నారు.**

మధ్య పోరాటం జరుగుతోంది. రాష్ట్ర ప్రజల సొమ్మును కేసీఆర్ కుటుంబం విచ్చలవిడిగా దోచుకుంటోంది. శాండ్,ల్యాండ్, మైన్.. ఏ దందాలో చూసినా కేసీఆర్ కుటుంబం దోపిడీ కనిపిస్తోంది.''అని రాహుల్ గాంధీ 2023 అక్టోబర్ లో ఎన్నికల ప్రచారంలో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల సంగతెలా ఉన్నా కేసీఆర్ కుటుంబం దోచుకున్న సొమ్మును తమకు ఎప్పుడు పంచుతారని పేదప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

''టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్రీయ సంఘ్ పరివార్.బీజేపీ బీ టీమ్ గా కేసీఆర్ పనిచేస్తున్నారు. బీజేపీకి,ఆర్ఎస్ఎస్‌కు,సంఘ్ పరివార్‌కు టీఆర్ఎస్ మద్దతు ఉంది'' అని రాహుల్ గాంధీ 2018 ఎన్నికల ప్రచారంలో ఆరోపించిన సంగతి తెలిసిందే.రాహుల్ గాంధీ ఆ ఆరోపణ చేసినా,చేయకపోయినా ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాన్ని రుజువు చేస్తున్నట్టు కొందరు పరిశీలకులంటున్నారు.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టాలని సామాన్యజనం కోరుతున్నారు.

కేసీఆర్ హయాంలో అనేక రంగాల్లో కూడబెట్టిన లక్షల 'అక్రమ సంపద'ను పంపిణీ చేయడం జటిలమైన సమస్య.చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న వెసులుబాటు ఏమిటి?ఎవరెవరు ఎక్కడెక్కడ 'దోపిడీకి' పాల్పడ్డారు?దారికాచి ప్రయాణికులు, వాహనదారులు, జనాన్ని దోచుకునే 'దొంగల ముఠాలు' కావివి.వైట్ కాలర్ నేరాలు,ఆర్థిక నేరాల్లో ప్రావీణ్యం పొందిన వ్యక్తులు,లేదా అటువంటి నేరాల్లో శిక్షణ తీసుకొని,తప్పించుకోవడమెలా? అని అధ్యయనం చేసిన నిపుణుల పర్యవేక్షణలోనే 2014 2023 డిసెంబర్ మధ్య కాలంలో 'లూటీ ' జరిగినట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణ. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన 'భక్త పోలీసు' అధికారులు పలువురు ఈ 'లూటీ'కి తమ అనుభవాన్ని రంగరించినట్టు పెక్కు ఆరోపణలున్నవి. 'ఫోన్ ట్యాపింగ్' కథ 'లూటీ'కి సంబంధించిన క్లయిమాక్స్ దృశ్యం.

కేసీఆర్,ఆయన కుటుంబసభ్యుల ఆస్తుల మీద ఈడీ ,ఐటీ విచారణలు ఎందుకు ఉండవని రాహుల్ గాంధీ పలుమార్లు ప్రశ్నించారు.ఆయన ప్రశ్న హేతుబద్ధంగానే కనిపిస్తుంది.పలు రాష్ట్రాలలో తమకు గిట్టని ప్రత్యర్థులు,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,లేదా బిజెపియేతర ప్రాంతీయ పార్టీల అధినేతలు,ఆ పార్టీల ప్రముఖులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎట్లా పంజా విసురుతునన్నాయో చూస్తున్నాం.కానీ 'మోడీయా, బోడీయా' అని దుర్భాషలాడినా కేసీఆర్ కుటుంబంపై ఆ సంస్థలకు చెందిన ఈగ కూడా వాలడం లేదంటే అనుమానాలు తలెత్తడం సహజం.బిఆర్ఎస్,బీజేపీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టు వస్తున్న ఆరోపణల సంగతెలా ఉన్నా,ఫోన్ ట్యాపింగ్ వంటి అత్యంత కిరాతకమైన నేరానికి పాల్పడిన కేసు ప్రధాన నిందితుడు ప్రభాకరరావును విదేశాల నుంచి ఎందుకు రప్పించలేకపోతున్నారో జవాబు చెప్పవలసిన బాధ్యత కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలపై ఉన్నది.

కేసీఆర్ అధికారం కోల్పోయిన వెంటనే ఆయన కుటుంబం ఆస్తుల మీద సీబీఐ,ఈడీ,ఐటీ దాడులు జరుగుతాయని చాలామంది భావించారు.15 నెలలుగా అలాంటి ఘటనలు జరగకపోవాదం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు,బిఆర్ఎస్ నాయకుల బాధితులు, సామాన్య ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కాగా తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం పెరిగిపోయిందని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధమని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నవి. కేవలం 3 జిల్లాల్లో పెరిగిన తలసరి ఆదాయాన్ని మొత్తం తెలంగాణకు ఆపాదించిన ఘనత కేసీఆర్ పార్టీకే దక్కింది.2023-24 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా ఒక్కొక్కరి ఆదాయం రూ.3.56 లక్షలు అంటే నలుగురు సభ్యులున్న కుటుంబ ఆదాయం రూ. 14 లక్షలకుపైనే ఉండాలి.హైదరాబాద్ నగరంలో రూ. 20 లక్షల కోట్లకు పైగా ఆస్తులు,వెయ్యి మంది దగ్గర స్థంభించిపోయాయంటే లాజిక్ అర్థం చేసుకోవచ్చు. రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నట్టు కేంద్రం చెబుతోంది.24 జిల్లాల్లో తలసరి ఆదాయం 2. లక్షలు మాత్రమే.మిగతా

> **కేసీఆర్ హయాంలో అనేక రంగాల్లో కూడబెట్టిన లక్షల 'అక్రమ సంపద'ను పంపిణీ చేయడం జటిలమైన సమస్య. చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న వెసులుబాటు ఏమిటి?ఎవరెవరు ఎక్కడెక్కడ 'దోపిడీకి' పాల్పడ్డారు? వైట్ కాలర్ నేరాలు,ఆర్థిక నేరాల్లో ప్రావీణ్యం పొందిన వ్యక్తులు,లేదా అటువంటి నేరాల్లో శిక్షణ తీసుకొని, తప్పించుకోవడమెలా? అని అధ్యయనం చేసిన నిపుణుల పర్యవేక్షణలోనే 2014 - 2023 డిసెంబర్ మధ్య కాలంలో 'లూటీ ' జరిగినట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణ.**

ఎనిమిది జిల్లాల్లో రూ.2లక్షల లోపే తలసరి ఆదాయం ఉన్నది. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 9 లక్షల 54 వేల 949 ఉంది.హైదరాబాద్ జిల్లాలో రూ. 4 లక్షల 97వేల 854, సంగారెడ్డి జిల్లా రూ. 3 లక్షల 21వేల 799గా ఉంది.అయితే ఈ మూడు జిల్లాల్లో అతి కొద్ది మంది దగ్గరే వేల కోట్ల సంపద ఉండడం కొసమెరుపు.తలసరి ఆదాయంలో తెలంగాణది మొదటి స్థానం.తెలంగాణ తలసరి ఆదాయం 3,56,564. ఇది జాతీయ తలసరి ఆదాయం రూ.1,84,205 కంటే రూ.1,72,359 ఎక్కువ.కర్నాటక రూ. 3,32,926, తమిళనాడు రూ. 3,15,220, కేరళ రూ. 2,81,001,మహారాష్ట్ర రూ. 2,77,603,ఏపీ రూ. 2,42,479 లతో తెలంగాణ కన్నా వెనుకబడ్డాయి.

జీఎస్డీపీలో అత్యధికంగా 60శాతానికిపైగా రియల్ఎస్టేట్,కన్స్ట్రక్షన్,ఐటీ, ఫార్మా ,ట్రేడ్,హోటల్స్ రంగం నుంచే వస్తున్నది.ఈ రంగాలన్నీ హైదరాబాద్,రంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాల్లోనే విస్తరించి ఉన్నాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ మూడు జిల్లాల ప్రజల తలసరి ఆదాయమే ఎక్కువగా కనిపిస్తున్నది. 2024లో హురున్ ఇండియా విడుదల చేసిన 'ఇండియా రిచ్లిస్ట్' జాబితాలో వ్యక్తిగత సంపద రూ.వెయ్యి కోట్లు దాటిన వారిలో 104 మంది హైదరాబాదీలే ఉన్నారు.ఇందులో దివీ ఫార్మా మురళీ రూ. 76,100 కోట్లు,'మేఘా' చైర్మన్ పిచ్చి రెడ్డి రూ.54,800 కోట్లు,మేఘా కన్స్ట్రక్షన్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి రూ.52,700 కోట్లు,హెటిరో ఫార్మా పార్థసారథి రెడ్డి రూ. 29,900 కోట్ల సంపద కలిగి ఉన్నారని కేంద్ర ప్రభుత్వ లెక్కల ద్వారా తెలుస్తోంది.

హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల పరిధిలో లక్షల కోట్ల సంపద కొద్ది మంది చేతుల్లో 'బందీ' అయ్యింది. తెలంగాణ తలసరి ఆదాయం ఈ మూడు జిల్లాల కారణంగానే దేశంలోనే ఎక్కువ కనిపిస్తున్నది. మన

> **కేసీఆర్,ఆయన కుటుంబసభ్యుల ఆస్తుల మీద ఈడీ,ఐటీ విచారణలు ఎందుకు ఉండవని రాహుల్ గాంధీ పలుమార్లు ప్రశ్నించారు. ఆయన ప్రశ్న హేతుబద్ధంగానే కనిపిస్తుంది. పలు రాష్ట్రాలలో తమకు గిట్టని ప్రత్యర్థులు,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,లేదా బిజెపియేతర ప్రాంతీయ పార్టీల అధినేతలు,ఆ పార్టీల ప్రముఖులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎట్లా పంజా విసురుతునన్నాయో చూస్తున్నాం. కానీ 'మోడీయా,బోడీయా' అని దుర్భాషలాడినా కేసీఆర్ కుటుంబంపై ఆ సంస్థలకు చెందిన ఈగ కూడా వాలడం లేదంటే అనుమానాలు తలెత్తడం సహజం.**

రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం ధనిక రాష్ట్రంగా పరిగణిస్తున్నట్టు తెలుస్తోంది.తెలంగాణకు పలు కేటాయింపుల్లో కోతలు పెట్టడానికి ఇదే కారణమని కూడా ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. తలసరి ఆదాయం పెరిగిందని గొప్పలు చెప్పుకోవడానికే కేసీఆర్ ప్రభుత్వం పని చేసింది.2014లో రాష్ట్రం ఏర్పడిన మొదటి ఏడేండ్లలో తెలంగాణ తలసరి ఆదాయంలో పెరుగుదల అంతంత మాత్రమే. 2021-22 నుంచి రాష్ట్ర తలసరి ఆదాయం అమాంతం పెరుగుతూ పోతున్నది. 2014-15లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 1,24,104గా ఉండగా.. అప్పట్లో దేశ తలసరి ఆదాయం రూ.86,647. అంటే జాతీయ తలసరి ఆదాయం కంటే తెలంగాణ దాదాపు రూ.40 వేలు ఎక్కువగా ఉన్నది. 2015-16లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.16 వేలు పెరిగి రూ.1.40 లక్షలకు చేరింది.అప్పుడు దేశ తలసరి ఆదాయం రూ. 94,797. 2016-17లో రూ.1.59 లక్షలకు, 2017-18లో రూ.1.79 లక్షలకు, రూ.2018-19లో రూ.2.09 లక్షలకు, 2019-20 రూ.2.31 లక్షలకు, 2020-21లో రూ.2.25 లక్షలకు తలసరి ఆదాయం పెరిగింది. అప్పటిదాకా ఏటా రూ.20నుంచి 25 వేలు పెరుగుతూ వచ్చిన తలసరి ఆదాయం 2021-22లో ఒకేసారి 35 వేలు పెరిగి రూ.2.69 లక్షలకు చేరింది.ఆ తర్వాత 2022-23లో రూ.43 వేలు పెరిగి 3.12 లక్షలకు చేరింది. ఇక 2023-24లో మళ్లీ రూ.44 వేలు పెరిగి రూ.3.56 లక్షలకు చేరడాన్ని విశ్లేషించవలసి ఉన్నది.

తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం అంటే 33 జిల్లాలు,లేదా పూర్వ 10 జిల్లాల సగటు తీసుకోవాలి. కానీ బిఆర్ఎస్ 'జ్ఞానులు' దీన్ని మాయ చేసి మూడు జిల్లాల తలసరి ఆదాయాన్ని మొత్తం తెలంగాణకు రుద్దడం ప్రణాళిక ప్రకారమే జరుగుతూ వస్తోంది. ప్రజల్ని బోల్తా కొట్టించడంలో,లేదా వాళ్ళను భ్రమల్లో ముంచడంలో కేసీఆర్ పార్టీ నాయకులకున్న నైపుణ్యం

> **బిఆర్ఎస్,బీజేపీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టు వస్తున్న ఆరోపణల సంగతెలా ఉన్నా,ఫోన్ ట్యాపింగ్ వంటి అత్యంత కిరాతకమైన నేరానికి పాల్పడిన కేసు ప్రధాన నిందితుడు ప్రభాకరరావును విదేశాల నుంచి ఎందుకు రప్పించలేకపోతున్నారో జవాబు చెప్పవలసిన బాధ్యత కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలపై ఉన్నది.**

మరే పార్టీకి లేదు.పైగా జనాన్ని సులభంగా నమ్మించే ప్రాపగాండాలోనూ వాళ్ళు నిష్ణాతులు.హైదరాబాద్ నగర పరిసరాల్లో 20 లక్షల కోట్ల సంపద కేవలం 1000 మంది దగ్గర పోగుపడి ఉందంటే మామూలు విషయం కాదు.రాజకీయ నాయకత్వ మద్దతు లేకుండా,అధికార యంత్రఅంగం అండదండలు లేకుండా ఇది జరిగే పని కాదు.ఇందులో మెజారిటీ వ్యక్తులంతా బిఆర్ఎస్ నాయకులు,లేదా వాళ్ళ బినామీలు,లేదా వాళ్ళ అండతో భూములు,ఇతర సహజ వనరులు కొల్లగొట్టిన మనుషులో అయి ఉంటారని ఢిల్లీలో మీడియా వర్గాల్లో చాలాకాలంగా చర్చ ఉన్నది.బిఆర్ఎస్ తరపున ఒకసారి ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి 500 నుంచి 1000 కోట్ల సంపదను కూడబెట్టుకున్నట్టు ఆ వర్గాలంటున్నాయి.ఢిల్లీలో ఆయా నాయకులు పర్యటించినప్పుడల్లా వారి హంగూ ఆర్భాటమూ,7 నక్షత్రాల హోటళ్లలో బస చూస్తే వారి ధనబలం పసిగట్టవచ్చునని సీనియర్ జర్నలిస్టులే కాకుండా అక్కడి రాజకీయ పరిశీలకులు,ఉత్తరాదికి చెందిన రాజకీయ పార్టీల నేతలూ చెబుతున్నారు.ఇదంతా 'కేసీఆర్ మహిమ' అని చెప్పే వాళ్ళు కోకొల్లలు.

గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.5 లక్షలు లేదా అంతకంటే తక్కువ ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేయాలన్న నిబంధనలు ఉన్నవి.పట్టణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం ₹2,00000 వరకు ఉండాలి.తెలంగాణలో తలసరి ఆదాయం 3 లక్షల 56 వేల రూపాయలు అయితే ఇక అందరూ ధనికుల కిందే లెక్క.ఇప్పటివరకు రాష్ట్రంలోని దాదాపు 4 కోట్ల జనాభాలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులున్నవి.కేసీఆర్ హయాంలో పేదరికం నిర్మూలన జరిగి ఉంటే,లేదా ఆ పార్టీ నాయకులు ప్రచారమే నిజమైతే ,ఒక్కొక్క మనిషి తలసరి ఆదాయం నెలకు దాదాపు లక్ష రూపాయలు పెరిగితే తెలంగాణలో తెల్ల రేషన్ కార్డుల అవసరమే లేదని పరిశీలకులంటున్నారు. కనుక కేసీఆర్ హయాంలో అమాంతం పెరిగిపోయిందంటున్న 'తలసరి ఆదాయం' బూటకమని నిర్ధారణకు రావాల్సి ఉంటుంది.

ఇక దుబాయి 'లింకుల' గురించి ఎంత చెప్పినా తక్కువే.కేదార్ నాథ్ అనే యువ నిర్మాత అక్కడ అనుమానాస్పద స్థితిలో చనిపోయారు.ఆయన మృడదేహం హైదరాబాద్ రాకుండా,దుబాయిలోనే అంత్యక్రియలు నిర్వహించడం వెనుక కారణాలేమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 15 న అసెంబ్లీలో ప్రశ్నించారు.దుబాయిలో వ్యాపార లావాదేవీలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు,ఇతర ప్రముఖుల చిట్టా తెలంగాణ ప్రభుత్వానికి అందింది.''సమయం,సందర్భం వచ్చినప్పుడు దుబాయి బాగోతం బయట పెడతా'' అని రేవంత్ రెడ్డి చెప్పారు.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున 'భూ దందాలు' చేయడం వల్ల వచ్చిన వేల కోట్ల డబ్బును హవాలా వంటి మార్గాలలో దుబాయి సహా ఇతర దేశాలకు తరలించినట్టు కేదార్ మృతి అనంతరం పలు వార్తాకథనాలు వెలుగుచూశాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు,కేదార్ వ్యాపార భాగస్వామి అని సీఎం రేవంత్ ఢిల్లీలో అదివరకే ఆరోపించిన సంగతి తెలిసిందే.ఈ ఆరోపణలపై కేటీఆర్ కానీ,ఆయన పార్టీ నాయకులు కానీ ఖండించలేక,అంగీకరించలేక సతమతమయ్యారు. కేదార్ ది సహజ మరణమని దుబాయి పోలీసులు నివేదికను బహిర్గతం చేసిన అంశాన్ని మాత్రం బిఆర్ఎస్ మీడియా కొండంతలు చేసి ప్రచారం చేయడం ఆలోచించవలసిన విషయం.


- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

> **కాగా తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం పెరిగిపోయిందని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధమని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నవి. కేవలం 3 జిల్లాల్లో పెరిగిన తలసరి ఆదాయాన్ని మొత్తం తెలంగాణకు ఆపాదించిన ఘనత కేసీఆర్ పార్టీకే దక్కింది. 2023–24 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా ఒక్కొక్కరి ఆదాయం రూ.3.56 లక్షలు అంటే నలుగురు సభ్యులున్న కుటుంబ ఆదాయం రూ. 14 లక్షలకుపైనే ఉండాలి.హైదరాబాద్ నగరంలో రూ. 20 లక్షల కోట్లకు పైగా ఆస్తులు,వెయ్యి మంది దగ్గర స్థంభించిపోయాయంటే లాజిక్ అర్థం చేసుకోవచ్చు.**

> **తలసరి ఆదాయం పెరిగిందని గొప్పలు చెప్పుకోవడానికే కేసీఆర్ ప్రభుత్వం పని చేసింది.2014లో రాష్ట్రం ఏర్పడిన మొదటి ఏడేండ్లలో తెలంగాణ తలసరి ఆదాయంలో పెరుగుదల అంతంత మాత్రమే. 2021–22 నుంచి రాష్ట్ర తలసరి ఆదాయం అమాంతం పెరుగుతూ పోతున్నది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం అంటే 33 జిల్లాలు,లేదా పూర్వ 10 జిల్లాల సగటు తీసుకోవాలి.కానీ బిఆర్ఎస్ 'జ్ఞానులు' దీన్ని మాయ చేసి మూడు జిల్లాల తలసరి ఆదాయాన్ని మొత్తం తెలంగాణకు రుద్దడం ప్రణాళిక ప్రకారమే జరుగుతూ వస్తోంది.ప్రజల్ని బోల్తా కొట్టించడంలో,లేదా వాళ్ళను భ్రమల్లో ముంచడంలో కేసీఆర్ పార్టీ నాయకులకున్న నైపుణ్యం మరే పార్టీకి లేదు.**

> **హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల పరిధిలో లక్షల కోట్ల సంపద కొద్ది మంది చేతుల్లో 'బందీ' అయ్యింది.తెలంగాణ తలసరి ఆదాయం ఈ మూడు జిల్లాల కారణంగానే దేశంలోనే ఎక్కువ కనిపిస్తున్నది. మన రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం ధనిక రాష్ట్రంగా పరిగణిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణకు పలు కేటాయింపుల్లో కోతలు పెట్టడానికి ఇదే కారణమని కూడా ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు.**

> **హైదరాబాద్ నగర పరిసరాల్లో 20 లక్షల కోట్ల సంపద కేవలం 1000 మంది దగ్గర పోగుపడి ఉందంటే మామూలు విషయం కాదు.రాజకీయ నాయకత్వ మద్దతు లేకుండా,అధికార యంత్రాంగం అండదండలు లేకుండా ఇది జరిగే పని కాదు.కేసీఆర్ హయాంలో అమాంతం పెరిగిపోయిందంటున్న 'తలసరి ఆదాయం' బూటకమని నిర్ధారణకు రావాల్సి ఉంటుంది.**

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

## ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి
- CITU జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం



**కరీంనగర్, మహా:** కరీంనగర్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న 300 మంది కార్మికుల కు గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాల ను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు లు గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం మాట్లాడు తూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సుమారుగా 300 మంది కార్మికులు స్వీపర్లుగా, పరిశుభ్రత చేసే బాధ్యత గా పనిచేస్తున్నారని అన్నారు. ఇట్టి కార్మికు లను టెండర్లు దక్కించుకున్న యజమాని కార్మికుల తో వెట్టి చాకిరిచేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. స్కావెంజర్ల చేత బాత్రూములు శుభ్రం చేయించాల్సి ఉండగా స్వీపర్లు ఫ్లోర్ క్లీనర్ లను బా త్రూములు కడిగిస్తూ అదనపు బాధ్యతలు అప్పగి స్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల జీతం ఇవ్వాల్సి ఉండగా కేవలం 14,300 ఇస్తున్నారని అందులో నుండి 3300 రూపాయలు యజమాని వివిధ ఖర్చుల కింద ఆపుకుంటూ కేవలం 11300 చెల్లిస్తున్నారని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికు లకు కనీస వేతనం ఇవ్వాలని నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ, సూపరిండెం ట్ గార్లు దృష్టి సారించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు సుగుణ, రేఖ R.శారద రాజేశ్వరి జమున అంజలి శంకరమ్మ, లత, ఎన్. శారద ,సరళ ,రాజు కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్

**హన్మకొండ, మహా :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రి బ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్ధన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగా నియా మకమయ్యారు.

**సీపీ ని కలసిన నూతన క్రైమ్స్ డీసీపీ**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డిసిపీగా బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ సోమవారం నాడు వరంగల్ పోలీస్ కమిష నర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## సాండ్ బజార్ ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

- ఇంటి నిర్మాణానికి నాణ్యమైన ఇసుక..దళారీలకు చెక్ పెట్టే విధంగా సాండ్ బజార్






**రంగారెడ్డి జిల్లా, మహా :** ప్రభుత్వం ప్రజలకు చేరువలో భాగంగా ఇంటి నిర్మాణానికి నాణ్యమైన ఇసుక అందించేందుకు ప్రజలకు సాండ్ బజార్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్ తో కలిసి అబ్దుల్లాపూర్మెట్ లో ప్రజలకు నాణ్యమైన ధరలు అందుబాటులో ఉండేందుకు సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రం గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్నా ఇసుకకు రూ.1800/ లకు అదే విధంగా దొడ్డు ఇసుకకు రూ.1600/లకు చొప్పున ఆన్లైన్లో బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగా ఉంటుంది తె లియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగ దారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్ మాట్లాడుతూ ఇష్టానుసారం రేట్లు పెంచుతూ ప్రజలకు ఇసుకను అందుబాటులో లేకుండా ఎక్కువ ధరకు అమ్మడాన్ని అరికట్టుటకు ప్రభుత్వం ధర నిర్ణయించిందని అన్నారు. టీజీఎండిసీ ద్వారా హైదరాబాద్ నగరానికి మూడు ప్రాంతాల్లో సాండ్ బజార్లను ఏర్పాటు చేసిందని అందులో మొదటిది అబ్దుల్లాపూర్ మెట్టులో సోమవారం ప్రారం భించుకున్నామని తెలిపారు. ప్రజలకు సులభతర పద్ధ తిలో మైనింగ్ శాఖ సహకారంతో ఈ సాండ్ బజార్ల ను ఏర్పాటు చేస్తున్నారని, దీన్ని అందరూ సద్వినియో గం చేసుకోవాలని ఆయన సూచించారు. దీనితో దళా రులకు అవకాశం లేకుండా చట్టపరంగా అందరికీ తక్కువ ధరలకు ఇసుక లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసీ ఎండి సుశీల్ కుమార్, ఎడి మైన్స్ నర్సిరెడ్డి, బిల్డర్లు స్థానికులు, లారీ యజమాను తదితరులు పాల్గొన్నారు.



## వాడ బలిజ కులాన్ని ప్రభుత్వం గుర్తించాలి

**వెంకటాపురం, మహా :** వెంకటాపురం మండల కేంద్రంలో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావే శానికి తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ పాల్గొని మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లె క్కలను, కులాల వారిగా తెలియపరచి, తెలంగాణ రాష్ట్రంలోనీ గోదావరి పరివాహక ప్రాంతం భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొదలు, ఆసిఫాబా ద్ జిల్లా వరకు దాదాపు రెండు లక్షల పైచిలుకు జనాభా కలిగిన వాడ బలిజ కులస్తులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి ఆదుకోవాలని, ప్రభుత్వంలో వారికి రావాల్సిన వాటాను జనాభా ప్రాతిపదికన కేటాయించాలని అన్నారు. అలాగే తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజే స్తుదని దర్ర దామోదర్ తెలిపారు.



## అవాంతరాలు లేకుండా నీటి సరఫరాను అందించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి ఫిల్టర్ బెడ్ ఈఎస్ ఎల్ ఆర్ ల పరిశీలన



**వరంగల్, మహా :** వేసవి కాలం దృష్ట్యా నగర ప్ర జలకు స్వచ్ఛమైన నీటి సరఫరాను అందించడం తోపాటు అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి సోమిడి లో గల ఈ ఎస్ ఎల్ ఆర్ ల ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ లు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా తీరు శు ద్దీకరణ విధానం ను అడిగి తెలుసుకొని ఫిల్టర్ బెడ్ నుండి ఎన్ని ప్రాంతాలకు నీరు సరఫరా జరుగుతుం ది అని అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి జంక్షన్ కు చేరుకొని జంక్షన్ విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి ఎన్ జీ ఓస్ కాలనీ వైపు ప్రజల సౌకర్యార్థం రోడ్ కు అడ్డం గా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ను తొలగించాలని అధి కారులను ఆదేశించారు. బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపూరి లోని ఈ ఎస్ ఎల్ ఆర్ లను సందర్శించి స్థానిక కార్పొరేటర్ ను నీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బల్దియా కాకుండా ఇతర డిపార్ట్మెంట్ వారు అభివృద్ధి పనులు చేపట్టే క్రమం లో బల్దియా నుండి ఎన్ ఓ సి పొందిన తర్వాతే పనులు చేపట్టేలా చూడాలని అధికారు లకు సూచించారు.అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్, విజయ శ్రీ రజాలే, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, ఈ ఈ లు మహిందర్, మాధవి లత, డి ఈ లు సారంగం, కార్తీక్ రెడ్డి, ఏ ఈ సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్, మహా :** ప్రజావాణిలో స్వీకరిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అం దజేశారు.

**ఈ సందర్భంగా స్వీకరించిన ఫి ర్యాదుల వివరాలు విభాగాల వారిగా..**

1.ఇంజనీరింగ్....24, 2.హెల్త్ & సానిటేషన్.....04, 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...10, 4.టౌన్ ప్లానింగ్...46, 5.మంచినీటి సరఫరా.......04 మొత్తం = 88..గా అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి బయలజి స్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదిత రులు పాల్గొన్నారు.

## 100 కాదు? గుర్తుంచుకోవల్సింది 1930

- సైబర్ నేరాలపట్ల అప్రమత్తతే ఆయుధం.. అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ




**రంగారెడ్డి జిల్లా, మహా :** నేడు సమాజంలో ప్ర జలకు ఏ చిన్న సమస్య ఎదురైనా 100 నెంబర్ గుర్తించుకొని మరీ ఫిర్యాదులు చేస్తున్నారని ఎంతో సంతోషించదగిన విషయమే కానీ..నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి సైబర్ నేరాల బారి నుండి మనల్ని మనము రక్షించు కోవాలంటే 1930 నెంబర్ గుర్తించుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో డిఎస్పి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై ఏర్పాటుచేసిన అవగా హణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నేడు భారతదేశంలో 30 వేల కోట్ల సైబన్ నేరాలు జరిగాయని మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు చేసే మోసాలలో ఆరితేరారని సంఘటనల పట్ల సమావేశంలో వివరించారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు 1930 గల నెంబర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కా ర్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి, సీఐలు సంతోష్ కుమార్, నగేష్, ఎస్సైలు రమేష్, శంకర్ తాండూరు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు డా" జయశంకర్, అనిల్ కుమార్ వివిధ కళాశాల విద్యార్థిణీ విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలపై కలిసి పోరాడుతాం



**వరంగల్, మహా :** పాలకులు మారిన, పరిస్థితులు మారని వరంగల్ నగరంలోని పేదల పెద్ద ఆస్పత్రి ఎంజీఎం హాస్పిటల్ పరిస్థితిల పై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహాధర్నా కార్యక్రమం మార్చి 19న బుధవారం నిర్వహించ బోయే సభ స్థలాన్ని బిజెపి నాయకులతో కలిసి పరి శీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యద ర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుం ట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్ , ప్రచార కార్యద ర్శి బైరి శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, కార్యాలయ సెక్రటరీ పెద్ది నవీన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ప్రకటించాలి



**ములుగు, మహా :** ప్రస్తు బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు ఫిక్స్డ్ వేతనంగా రూ.18వేలు ప్రకటిం చాలని, లేనిపక్షంలో సమ్మె తప్పదని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ విజయ్ భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా నీలాదేవి మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18వేల ఫిక్స్డ్ వేతనం వెంటనే ప్రకటించాలని కోరారు. పారి తోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. గతంలో హెల్త్ కమిషనర్ గారితో చర్చల సందర్భంగా ప్రమాద బీమా కల్పిస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల ని కోరారు. ఆశాల కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న 6నెలల పీఆర్సీని వెంటనే ఇవ్వాలని కోరారు.

## పన్నుల సేకరణలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించండి

- ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించండి
- రంజాన్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి
- నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్, మహా :** ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని అంకిత భావంతో సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం మేయర్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తో కలిసి 2024 25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగ తిని, రంజాన్ పండుగ సందర్భంగా బల్లియా ఆధ్వ ర్యంలో ఏర్పాట్లపై సమీక్షించి వేగవంతంగా నిర్వ హించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్లు పన్నుల సేకరణ పై సర్కిళ్ల వారీగా సమీక్షిస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో 118.06 కోట్ల రూపాయల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 51 శాతంతో 60.17 కోట్ల రూపాయలు సేకరించడం జరిగిందని, నీటి పన్ను లక్ష్యం రూ 30.18 కోట్లు కాగా, కేవలం 79 లక్షల రూపాయలు సేకరించడం జరిగిందన్నారు. పన్నుల వసూళ్లకు కేవలం పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నదని, కనీసం 85 శాతం పన్నుల సేకరణే లక్ష్యంగా అంకిత భావంతో సమష్టిగా కృషి చేయాలన్నారు. కాజిపేట్, కాశిబుగ్గ సర్కిళ్ల పరిధిలో ప్రతి సర్కిల్ నుండి గుర్తించిన వంద మంది బడా బకాయిదారుల కు రెడ్ నోటీసులు ఇదివరకు అందజేయడం జరిగిం దని, పన్ను చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించి ప్రాపర్టీస్ లను సీజ్ చేయాలని ఆదేశించారు. కమర్షియల్, అపార్ట్మెంట్స్, రెసిడెన్షి యల్ లలో పెండింగ్ లో ఉన్న నల్లా పన్ను చెల్లించని వారిని వెంటపడి సేకరించాలని ఆదేశించారు.

**ఎల్ఆర్ఎస్ పురోగతిపై**


నగర మేయర్ సమీక్షించగా, జిడబ్ల్యుఎంసి పరిధిలో భూముల క్రమబద్ధీకరణకు లక్ష దరఖాస్తులు రాగా వాటిలో 14,088 మంది క్రమబద్ధీకరించుకొనుటకు ఫీజులు చెల్లించారని, 680 మందికి క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు అందజేయడం అధికారులు తెలిపారు.

**ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ**

నగర ప్రజలు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రభు త్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని మేయర్ కోరారు. 26 ఆగస్టు 2020 కు ముందు కచ్చా లేఅవుట్ చేసినవారు వాటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, ఎల్ ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ముందుకు వచ్చి 25% రిబేట్ తో ఈనెల 31 తేదీలోగా ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 10 ప్రాంతాల్లో సహాయక కేం ద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రం నుండి ప్రతిరోజు ఆర్పీలు ఫోన్ల ద్వారా ఎల్ఆర్ఎస్ దరకాస్తుదారుల కు ఫీజులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవా లని కోరడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా వివిధ ప్రచార మాధ్యమాలు, హోర్డింగ్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిం చడంతోపాటు ఎల్ ఆర్ ఎస్ పై వారికి ఉన్న సందేహాల ను నివృత్తి చేస్తూ త్వరితంగా ఫీజు చెల్లించి క్రమబద్ధీక రించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. రంజాన్ పండుగ ఏర్పాట్లపై మేయర్ సమీక్షిస్తూ గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా బల్దియా ఆధ్వర్యంలో మసీదులకు, ఖబ్రస్తాన్ లకు లైటింగ్ లు, ఈద్గాలో పరిశుభ్రం చేయడం, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా కుక్కల బెడద నివారణ నిమిత్తం కార్పొరేటర్ల సహకారంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో కుక్కల కొరకు నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చా ర్జిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, టాక్సేషన్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పండితాపురం సంతపాట 2.42 కోట్ల ముప్పై వేలు

**రాష్ట్రస్థాయిలో రికార్డు స్థాయిలో వేలం పాట**



**కామేపల్లి, మహా:** కామేపల్లి మండల పరిధిలోని షెడ్యూల్ ఏరియా భూభాగంలో ఉన్న పండితాపురం గ్రామంలో గల శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం రికార్డ్ స్థాయిలో నిలిచింది. పండితాపురం గ్రామాని కి చెందిన భూక్య వీరన్న సంవత్సరం కాలానికి రూ రెండు కోట్ల 42 లక్షల 30వేలు(2,42,30,000) పాట పాడి కైవసం చేసుకున్నాడు. సంత ఆవరణం లో ప్రత్యేక అధికారి జి రవీందర్ అధ్యక్షతన ఖమ్మం డిఎల్పివో రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం వేలం పాటను నిర్వహించారు. పండితాపురం గ్రామానికి చెందిన భూక్య వీరన్న, బానోతు లక్ష్మా, బోడ శ్రీను లు ముగ్గురు ఒక్కొక్కరు రూ 35 లక్షలు డిపాజిట్ జమచేసి వేలంపాటలో పాల్గొన్నారు.ఈనెల 13 గురువారం పంచాయతీ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించగా ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో పాటను రద్దు చేశారు. జిల్లా ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పాట ని ర్వహించారు. గత పాట నిలిచిన నుండి రెండు కోట్ల 35 లక్షల 70,వేలు(2,35,70,000) నుండి పాట ప్రారంభమైంది. ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ నెలకుని చివరికి భూక్య వీరన్న, 2,42,30,000లకు పాట పాడి కైవసం చేసుకున్నాడు. ప్రభుత్వ మద్దతు ధర 2,420,1540 ఉండటంతో హెచ్ పాట రావడంతో భూక్య వీరన్నకు సంత నిర్వహణ బాధ్యత అప్పగించ నున్నట్లు డి ఎల్ పి వో రాంబాబు తెలిపారు.

## ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతర బోధన





**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ములుగు, మహా :** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యబోధన సులభతరం అవుతోందని, విద్యార్థులు చక్కగా అర్థం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. కృత్రిమ మేధస్సును వినియోగిస్తు సులభతరంగా బోధన అందించనున్నట్లు వెల్లడిం చారు. సోమవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్యాబోధనను కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లాంకు సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. మ్యాథ్స్ లో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేత లు, గుణకారాలు, భాగాహారాలు, తెలుగులో వి ద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీ లించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అం దిపుచ్చుకునేందుకు ఏఐతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రా జెక్టు కింద జిల్లా వ్యాప్తంగా 5ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానంలో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3నుంచి 5వతరగతి విద్యార్థులకు కనీస విద్యాప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధి స్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జి ల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభిం చగా మంచి ఫలితాలు వచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా సోమవారం నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# గవర్నర్ ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**కరీంనగర్, మహా:** కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్ ను కలిశారు.



## ఘనంగా లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి రథోత్సవం

**హుజూర్ నగర్, మహా :** మఠంపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న గొపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ సందర్భంగా రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారి పసుపు కుంకుమ పాలు పొంగల్లు నిర్వహించారు. మఠంపల్లి పురవీధుల్లో అంగ రంగ వైభవంగా ఊరేగింపు కన్నుల పండగ మేళతాళాలతో నిర్వహించడం జరిగింది .ఇట్టి వేడుకలో యావన్మంది భక్తమహా సేయులు పాల్గొని అమ్మవారి కృపకు పాతులైనారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ జిల్లా బోయిన దశరథ రామయ్య ఉపాధ్యక్షులు తుపాకుల సైదులు కంటూ వీరయ్య, గురు స్వామి గుడి పూజారి మరియు గ్రామ పెద్దలు భక్త మహాశయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

## రైతుల కష్టాలను తెలుసుకోవాలి

- తల్లిదండ్రులు సేంద్రియ కూరగాయలు కొనుగోలు చేసేలా
- అవగాహన కల్పించాలి
- ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలి..





కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా:** బిజినెస్ స్కిల్స్ మార్కెటింగ్ సరళిపై విద్యార్థులకు. సేంద్రియ కూరగాయల వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన విద్యార్థులు విద్యారంగంలో చక్కగా రాణిస్తూనే వ్యాపార రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మనం తినే ఆహారాన్ని అందిస్తున్న రైతుల కష్టనష్టాలను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. వారు ఎంతో కష్టపడితే మనకు పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో ప్రభుత్వ పాఠశాలల్లో పండించిన కూరగాయలతో విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన మోడల్ వెజిటేబుల్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కూరగాయల సంత జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జన్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కూరగాయల స్టాళ్లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయల విక్రయాలపై అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిజినెస్ స్కిల్స్ ఉపయోగించి మార్కెట్లో అమ్మకాలు సాగిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. దీంతోపాటు సేంద్రీయ పద్ధతుల వల్ల పండించిన కూరగాయల లాభాలను కూడా వినియోగదారులకు వివరించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంట ఉత్పత్తులు, కూరగాయలను ఎక్కువగా వాడుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి కాన్సెప్ట్ తో వ్యాపార రంగంలో ప్రతిభ కనపరుస్తున్నారని ఇది నవ శకానికి నాంది పలుకుతుందని, అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభను చూపాలని తమకు ఎవరు సాటి రారని నిరూపించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యాపార రంగంలోనూ మెలకువలను నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకెళ్తే జీవితంలో అత్యుత్తమంగా స్థిరపడతారని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని కొత్త కొత్త కాన్సెప్ట్ లతో వినూత్నమైన కార్యక్రమాలను చేపడతామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల వల్ల పండించిన కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో లాభదాయకమని, ప్రజలు తల్లిదండ్రులకు వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు.

# మేళ్లచెరువు లో ఘోర రోడ్డు ప్రమాదం



**మేళ్లచెరువు, మహా :** మేళ్లచెరువు గ్రామం ప్రధాన రహదారిలో యువకుడు మహా సిమెంట్ లారీ ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే వేపల సింగారం గ్రామ వాస్తవ్యుడు పెద్దారపు ఆంజనేయులు (అంజి) తండ్రి రామకోటి ఆంజనేయులు ఒక ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తూ. మేళ్లచెరువు వచ్చాడు. పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో తన స్వగ్రాం హుజూర్ నగర్ మండలం వేపల సింగారం బయలుదేరుతుండగా మహా సిమెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించిన లారీ అతి వేగంతో వచ్చి అతనిని ఢీకొట్టగా అక్కడకక్కడే ఆంజనేయులు మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. తండ్రి వికలాంగుడు కుటుంబ బాధ్యతలు మొత్తం అతనే చూసుకుంటాడు. భార్య ఐదవ నెల గర్భిణి. ఈ మధ్యకాలంలో పెళ్లి కావడంతో కుటుంబ భారం మొత్తం అతనే మొస్తున్నాడు.కుటుంబ పెద్ద దిక్కు సంపాదించే వాడు మరణించడంతో భార్య ఇద్దరు చెల్లెలు.తండ్రి కన్నీరు పరవంతమైనారు. ఆ గ్రామంలో ఒక్కసారిగా వారినీ చూసుకునే దిక్కు లేకుండా పోయే అని గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. ఈ విషయమై వేపల సింగారం గ్రామ ప్రజలు మహా సిమెంట్ గేటు ముందు ధర్నాకి దిగారు. ఆంజనేయులు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుండి కదలబోమని మహా సిమెంట్. యాజమాన్యంతో వాగ్వి దానికి. దిగినారు. మహా సిమెంట్ వారు ఇంత జరుగుతున్న. కనీసం వారిని పట్టించుకునే వారు లేకుండా తమ ఇష్టారాజ్యంగా. వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు మాతో మాట్లాడడానికి మహా సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన యాజమాన్యం వారు. ఒక్కరు కూడా రాకపోవడం. చాలా బాధాకరమైన విషయమని సింగారం గ్రామ పెద్దలు ఆంజనేయులు కుటుంబ సభ్యులు చెప్పుకొస్తున్నారు. ఇట్టి విషయమై ఆంజనేయుల కుటుంబానికి న్యాయం జరిగే వరకూ న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుండి వెళ్లేది లేదంటూ గ్రామ ప్రజలు బీస్మించి కూర్చున్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానించిన మీలా మహదేవ్



**సూర్యాపేట, మహా :** రాష్ట్రంలోని అతిపెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డిని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు సుధా బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేని చంద్రశేఖర్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ఉన్నారు.

## ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు శ్రీరామనవమి వేడుకలు



**సూర్యాపేట, మహా :** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు 73 వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర రావు తెలిపారు.సీతారామ కళ్యాణ వసంత నవ రాత్రోత్సవాల ప్రారంభ సూచకంగా సోమవారం మందిరంలో మహిళా భక్తులచే పసుపు కొట్టే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలకు ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములను స్వామి వారి సన్నిధిలో కొట్టి, అట్టి పసుపును శ్రీరామ నవమి వేడుకల్లో ఉపయోగించనున్నట్లు తెలిపారు.అంతకు ముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వాయణాలు అందజేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి, గండూరి రాధిక, సోమా సుమన్, షీలా శంకర్, రాజు, కందుల శ్రీను ,వరగాని వెంకటేశ్వర్లు, విజయ్, భరత్, దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులు, రాచర్ల ప్రేమలత, నకరికంటీ హైమలత, సోమా శోభ,కొత్తూరు స్వాతి, బిందు, నాగలక్ష్మి, పద్మ, నాగరాణి, షీలా రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని




**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కొండగడపలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. నార్కట్పల్లి కామినేని దంత వైద్యశాల, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి, నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో దంత వైద్యులు డిఆర్. ప్రణవ్, డిఆర్, కోమలి, డఆర్. రుత్విక్, డిఆర్, సాయినాథ్ పాల్గొని విద్యార్థులకు దంత సంరక్షణపై కీలకమైన సూచనలు అందించారు. వైద్యులు ఈ సందర్భంగా నిత్య జీవనంలో నోటి పరిశుభ్రతను, తక్కువ ఖర్చుతో దంత సంరక్షణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి రోజు బ్రషింగ్ చేయడం, తీపి పదార్థాల వినియోగాన్ని తగ్గించడం, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఆన్లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### కె నరసింహ ఎస్పి సూర్యాపేట జిల్లా



**సూర్యాపేట, మహా :** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాల బారిన పడుతున్నారు అన్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్లైన్ బెట్టింగ్ , ఆన్లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు నిజమైన స్వాతంత్ర్యం

### తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు బక్కని



**హుజూర్ నగర్, మహా:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదవాళ్లకు నిజమైన స్వాతంత్రం లభించిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు అన్నారు. సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని తెలుగు మహిళా నాయకురాలు తమ్మిశెట్టి ఈశ్వరమ్మ విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడంతో పాటుగా పేదవానికి రెండు రూపాయల కిలో బియ్యం అందించి ఆదుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే సామాజిక న్యాయం లభించిందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామ, మండల ,పార్లమెంటు, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు లక్షల సభ్యత్వాల నమోదు తో తెలంగాణ రాజకీయాలలో తెలుగుదేశం కదిలిక తీసుకువచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల అవాకులు , చవాకులు మాట్లాడే వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు . తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అవసరాల కోసం అవకాశాల కోసం పార్టీలు మారే ఈరోజుల్లో ఇక్కడి ప్రజలంతా పార్టీ కోసం పనిచేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు ఉన్నాయని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. తెలంగాణలోని బీఆర్ఎస్ నేతలు ఇటీవల కాలంలో తెలుగుదేశం ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కోసం బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. ఎస్సీ ,ఎస్టీ , బీసీ మైనారిటీ వర్గాలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించిన పార్టీ కూడా తెలుగుదేశమే అన్నారు. తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ పతాకాన్ని కోదాడ నియోజకవర్గం ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో మంచి స్థానం లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన రవి నాయక్ ఆధ్వర్యంలో పాతికమంది తెలుగుదేశం పార్టీలో చేరారు .

**సైకిల్ తొక్కి ఆకట్టుకున్న బక్కని నరసింహులు**

హుజూర్నగర్ పర్యటనకు వచ్చిన బక్కని నరసింహులు కు అడ్డరోడ్డు సెంటర్లో తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మధ్యలో బక్కనే నర్సింలు సైకిల్ తొక్కి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. సుమారు కిలోమీటర్ దూరం సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలకు జోష్ నింపారు. తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మండవవెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మిశెట్టి రాములు నియోజకవర్గంలోని వివిధ మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, బానోతు నాగేశ్వరరావు నాయక్ , పోనుకోటి జంగయ్య , ఇంజమూరి వెంకటయ్య , రౌతు కొండలు గౌడ్, కష్టాల కనకరత్నం, మేకల రామారావు యాదవ్ ,పొదిళ్ల అమరయ్య ,టిడిపి పార్లమెంటు నాయకులు పంట చిన్న కోటిరెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి వాణిజ్య సెల్ రాష్ట్ర నాయకులు కోడే వాసు ,రాష్ట్ర నాయకులు భానోత్ వెంకట్రావు నాయక్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ ,మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి ,మైనారిటీ స్టీల్ రాష్ట్ర నాయకులు ఎస్కే మస్తాన్ , తురక గోపి ,గుండు వెంకటేశ్వర్లు గౌడ్ , భూక్య బాలాజీ నాయక్ , సైదమ్మ గౌడ్ , దేరంగుల సైదులు , దారాగాని కాషాయ గౌడ్, రామకృష్ణ గౌడ్ , రవి నాయక్ , బాబు నాయక్, నరసింహ నాయక్ , వల్లపుదాసు కోటయ్య గౌడ్ , ఆళ్ల కోటయ్య చౌదరి , మధు చౌదరి తదితరులు పాల్గొన్నారు

# మాదిగల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

- గిరిజన జర్నలిస్ట్ మాలోతు రవీందర్ నాయక్
- దీక్షలకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు, గిరిజన జర్నలిస్టులు



**హుజూర్ నగర్, మహా :** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యే వరకు ఉద్యోగ ఫలితాలను,నియామాకాలు నిలిపివేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఎనిమిదవ రోజు కొనసాగాయి.ఈ నిరసన దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్, గిరిజన జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ నాయక్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను,నియామాకాలు విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, స్వార్థ పర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బచ్చలకూరి నాగబాబు, గుండెపంగు సురేష్,సైదులు,చెడపంగు జోజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రాయుడుని పరామర్శించిన కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో, అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కల్వల ప్రకాష్ రాయుడు, ను మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆయన నివాసం వద్ద బిఆర్ఎస్. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ జంగ శ్రీను, పట్టణ మాజీ కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా నాయకులు, బందెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,



# ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ప్రోత్సాహమేది?

**డబ్బులు చెల్లించినా పరికరాలివ్వని విద్యుత్ సంస్థలు**

## కొత్త స్టేషన్ల ఏర్పాటుకు డిస్కమ్‌ల మెకాలడ్డు

## ఆఫీసుల చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అంతకంతకూ పెరుగుతున్నా, ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటులో ప్రోత్సాహం కరువైంది. ముఖ్యంగా విద్యుత్తు సంస్థలే మోకాలడ్డుతున్నాయి. రాష్ట్రంలోని పెట్రోల్ బంకుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ..విద్యుత్ సంస్థలు మాత్రం సహాయ సహకారాలు అందించడం లేదు. ఈ మేరకు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ, చార్జ్‌జోన్, నయారా, అదానీ, జియో వంటి సంస్థలు ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకున్నాయి. హైదరాబాద్ సహా జిల్లా కేంద్రాలు, చిన్న పట్టణాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 స్టేషన్ల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. ఈ స్టేషన్ల ఏర్పాటుకు అవసరమయ్యే ట్రాన్స్‌ఫార్మర్లు, ఉపకరణాలు, పరికరాలను డిస్కమ్‌లే సరఫరా చేయాల్సి వున్నది. ఈ స్టేషన్ల కోసం 63 కేవీఏ, 100 కేవీఏ, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు, కేబుళ్లు, ఏబీ స్విచ్ బోర్డు వంటి పరికరాలను డిస్కంలు సరఫరా చేయాలి. వాటికి కావాల్సిన నగదును కంపెనీలు చెల్లించాక డిస్కమ్ స్టోర్స్ నుంచి ఆయా సంస్థలకు వాటిని అందజేయాలి. ఇందుకు సంబంధించి 3 నెలల క్రితమే ఒక్కో సంస్థ రూ.3.5 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు నగదును డిస్కమ్‌లకు చెల్లించాయి. నిబంధనల ప్రకారం మూడు రోజుల్లో పరికరాలను అందించాల్సి ఉన్నది. 15 రోజుల్లో బిగించాలి. కానీ మూడు నెలలు దాటినా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలను డిస్కమ్‌లు సరఫరా చేయడమే లేదు. దీంతో ఆయా సంస్థల ప్రతినిధులు డిస్కమ్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా కనీస స్పందన కరువైంది. ఈ ప్రభావం అంతిమంగా ఈవీ వాహన వినియోగదారులపై పడుతున్నది. పలుచోట్ల స్టేషన్లు లేక చార్జింగ్ చేసుకోలేక వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ఈవీ వాహనదారులు తమ ఇంటిలోనే చార్జింగ్ పెట్టుకుంటున్నారు. ఇది ప్రమాదం అని తెలిసిన సరిపడ చార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో ఇంట్లో విద్యుత్‌తో సరిపెట్టుకుంటున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా ఇదీ పరిస్థితి!

- సంగారెడ్డి జిల్లాలో 15 ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఓ సంస్థ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.40 లక్షల వరకు డిస్కమ్‌కు చెల్లించింది. అయితే వీటిలో నాలుగు స్టేషన్లు మాత్రమే పూర్తయ్యాయి. 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను డిస్కం సరఫరా చేయకపోవడంతో 11 కేవీ స్టేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.నల్లగొండ జిల్లాలో 20 స్టేషన్ల ఏర్పాటుకు ఓ సంస్థ 80 లక్షలకు పైగా చెల్లించింది. కానీ ఇంతవరకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వకపోవడంతో పురోగతి లేదు.
- హైదరాబాద్ సెంట్రల్‌లో మొత్తం 30 చార్జింగ్ స్టేషన్ల కోసం మరో సంస్థ రూ.1.20 కోట్లు చెల్లించింది. ఇప్పటివరకు కేవలం 10 చార్జింగ్ స్టేషన్లు మాత్రమే పూర్తికాగా, 20 స్టేషన్ల ఏర్పాటు ముందుకు సాగడంలేదు.
- ట్రాన్స్‌ఫార్మర్లు, ఉపకరణాలు సరఫరా చేయకపోవడంతో ఒక్క హైదరాబాద్‌లోనే 100 స్టేషన్ల ఏర్పాటు నిలిచిపోయింది.

# కొనసాగుతున్న ఎఫ్‌ఐఐల అమ్మకాలు

**ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్లు వెనక్కి**



**న్యూఢిల్లీ:** దేశీయ ఈక్విటీ మార్కెట్లపై విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులో ఆందోళనలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిననాటి నుంచి ఈ ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నారు. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, వాణిజ్య యుద్ధాలు మరింత తీవ్రతరం కావడం ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోసారి అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటున్నట్లు వచ్చిన వార్తలతో ఎఫ్‌ఐఐలు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించారు. దీనికి తోడు ఆటోమొబైల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా ఎఫ్‌ఐఐలు వెనక్కి తీసుకోవడానికి ప్రధాన కారణమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా తెలిపారు. బ్యాంకింగ్ రంగ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని, దీంతోపాటు రియల్టీ, ఆటో, మెటల్ సూచీలు కూడా పతనం చెందడం వారి ఆందోళనను తీవ్రతరం చేసింది.

**ఆదుకున్న డీఐఐలు**

ఒకవైపు ఎఫ్‌ఐఐలు భారీ స్థాయిలో నిధులను తరలించుకుపోతుంటే మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను కుమ్మరించారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఈక్విటీల్లోకి రూ.1.77 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. కొత్తగా ఈక్విటీ మార్కెట్లోకి పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరగడం కూడా ఇందుకు పరోక్షంగా కారణమయ్యాయి.

**తగ్గిన పసిడి రిజర్వులు**

గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు ఎట్టకేలకు పెరిగాయి. ఈ నెల7తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 15.26 బిలియన్ డాలర్లు ఎగబాకి 653.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత రెండేండ్లలో ఒకేవారంలో ఇంతలా పెరగడం ఇదే తొలిసారి. అంతక్రితం వారంలో రిజర్వులు 1.781 బిలియన్ డాలర్లు కరిగిపోయి 638.698 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతవారంలో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 13.993 బిలియన్ డాలర్లు ఎగబాకి 557.282 బిలియన్ డాలర్లకు చేరుకోగడం ఇందుకు కారణం. కానీ, బంగారం నిల్వలు మాత్రం కరిగిపోయాయి. గతవారంలో 1.053 బిలియన్ డాలర్లు తగ్గి 74.325 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు రిజర్వు బ్యాంక్ వెల్లడించింది.

# ఇండస్‌ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

**డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్**




**ముంబై:** ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ధోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృఢంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

**రంగంలోకి ఐసీఏఐ**

ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL


# మరికొన్ని గంటల్లో భూమ్మీదకు రానున్న సునీతా విలియమ్స్.. టైమ్ ప్రకటించిన నాసా



అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరికొన్ని గంటల్లో భూమికి చేరుకోనున్నారు. నాసాస్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ10 మిషన్ ఐఎస్ఎస్‌తో ఆదివారం విజయవంతంగా అనుసంధానమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు వచ్చే సమయాన్ని నాసా తాజాగా ప్రకటించింది. ఈనెల 18 అంటే మంగళవారం సాయంత్రం 5:57 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) వారు భూమ్మీద ల్యాండ్ కానున్నట్లు తెలిపింది. ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న సముద్ర జలాల్లో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. అందులో నుంచి ఒక్కొక్కరిగా వ్యోమగాములను బయటకు తీసుకురానున్నట్లు నాసా ప్రకటించింది. సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. వారిని భూమికి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసాస్పేస్ ఎక్స్‌లు సంయుక్తంగా క్రూ10 మిషన్‌ను చేపట్టాయి. ఇందులో భాగంగా ఫాల్కన్9 రాకెట్‌ను మూడురోజుల క్రితం ప్రయోగించాలనుకున్నప్పటికీ.. గ్రౌండ్ సపోర్ట్ క్లాంప్ ఆర్మ్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో రద్దు చేశారు. ఇక శనివారం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. నాసాస్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నిగింలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ డ్రాగన్ క్యాప్సుల్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ ప్రయోగంద్వారా నలుగురు వ్యోమగాములు మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ISS) వెళ్లారు. ఈ నలుగురు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు.

### అమెరికా రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి

అమెరికాలోని ఫ్లోరిడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు తెలుగు వాళ్లు మృతి చెందారు. మృతులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారిగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుమార్తె ప్రణీతరెడ్డి (35)కి సిద్దిపేటకు చెందిన రోహిత్ రెడ్డితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రస్తుతం వారు అమెరికాలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో భారత కాలమానం ప్రకారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో రోహిత్ రెడ్డి తన తల్లి, భార్య, పిల్లలతో కలిసి ఫ్లోరిడాలో కారులో ప్రయాణిస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రణీతరెడ్డి, ఆమె ఆరేళ్ల కుమారుడు హర్విన్, అత్త సునీత (56) ప్రాణాలు కోల్పోయారు. రోహిత్‌రెడ్డి, చిన్న కుమారుడు గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంతో టేకులపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



# పాక్ సైనిక కాన్వాయ్‌పై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి..

ఇటీవలే రైలు హైజాక్ ఘటన మరవక ముందే పాకిస్థాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ మరో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. మిలిటరీ కాన్వాయ్‌పై ఆదివారం దాడికి పాల్పడింది. క్వెట్టా నుంచి టఫ్తాన్ వెళ్తున్న సమయంలో బలూచిస్థాన్‌లోని నోష్కిలో కాన్వాయ్‌పై దాడి జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ దాడికి సంబంధించిన ఫస్ట్ విజువల్స్ తాజాగా బయటకు వచ్చాయి. ప్రస్తుతం ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ఆదివారం క్వెట్టా నుంచి టఫ్తాన్‌కు ఏడు బస్సులు, రెండు ఇతర వాహనాలతో సైనికుల కాన్వాయ్ వెళ్తుండగా, ఐఈడీలతో నిండిన ఉగ్రవాదుల వాహనం ఒక బస్సును ఢీకొంది. అదే సమయంలో ఉగ్రవాదులు వారి కాన్వాయ్‌పై రాకెట్ ప్రొపెల్లడ్ గ్రనేడ్‌లతో దాడి చేశారు. ఇది ఆత్మాహుతి దాడిగా అనుమానిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. డ్రోన్ల ద్వారా ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నామని భద్రతా దళాలు తెలిపాయి. ఈ దాడిలో ఐదుగురు సైనికులు మరణించారని, 12 మంది గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొంది. భద్రతా దళాలు చేపట్టిన కౌంటర్ ఆపరేషన్‌లో ఒక సూసైడ్ బాంబర్ సహా ఐదుగురు ఉగ్రవాదులు మరణించినట్టు వెల్లడించింది. మరోవైపు మిలిటరీ కాన్వాయ్‌పై తాము జరిపిన దాడిలో 90 మంది సైనికులు మరణించారని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఆర్మీ ప్రకటించినట్టు కాకుండా, తాము జరిపిన దాడిలో వారికి పూర్తి నష్టం జరిగిందని, ఒక బస్సు పూర్తిగా ధ్వంసమయ్యిందని, వెంటనే తమ బృందం పూర్తిగా ఇంకో బస్‌ను చుట్టుముట్టి వారిని హతమార్చినట్టు బీఎల్ఏ నేత మాజీద్ బ్రిగేడ్ తెలిపారు.

# హోలీ పండుగను మిస్సవడం నా దురదృష్టం : తులసి గబ్బార్డ్



భారతదేశంలో హోలీ పండుగను కొద్దిలో మిస్ కావడం తన దురదృష్టమని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ తులసి గబ్బార్డ్ విచారం వ్యక్తం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత పర్యటనకు వచ్చిన ఆమె.. మరో రెండు రోజులు ముందుగా తన టూర్ ప్లాన్ చేసుకుని ఉంటే హోలీ వేడుకల్లో పాల్గొనేదాన్నని అన్నారు. దేశ ప్రజలు గత శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా హోలీ పండుగ సంబురాలు చేసుకున్నారు. హిందూ సాంప్రదాయాలను పాటించే తులసి గబ్బార్డ్ పండుగ జరిగిన రెండు రోజులకే భారత పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియా ఆమెను హోలీ గురించి ప్రశ్నించగా.. హోలీ ఒక అద్భుతమైన పండుగ అని, కలర్ ఫుల్ పండుగ అని చెప్పారు. తాను హోలీ పండుగ సంబురాల్లో పాల్గొనలేకపోవడం తన దురదృష్టమని అన్నారు. హవాయ్‌లోని తమ ఇంటి దగ్గర అలోహా అని ఒకరినొకరు పలకరించుకుంటారని, భారత్‌లో నమస్తే అని పలకరించుకుంటారని, పలుకరింపునకు వాడే పదం వేరైనా ఉద్దేశం మాత్రం ఒకటేనని అన్నారు. తన వ్యక్తిగత విషయానికి వస్తే ఈ పలకరింపు అనేది చాలా అర్థవంతమైనది, చాలా ఆచరణాత్మకమైనది అని వ్యాఖ్యానించారు. కాగా తులసి గబ్బార్డ్ తల్లి అమెరికాలో జన్మించారు. ఆ తర్వాత హిందూ మతాన్ని స్వీకరించారు. హిందూ మత సంప్రదాయాలను పాటించారు. తల్లి బాటలోనే తులసి గబ్బార్డ్ కూడా హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. తులసి గబ్బార్డ్ పేరులోని తులసి అనే పదం హిందూ మతం అత్యంత పవిత్రంగా చూసే ఒక మొక్క పేరు. ప్రతినిధుల సభకు ఎన్నికైన తొలి హిందూ అమెరికన్ తులసి గబ్బార్డ్. కాంగ్రెస్‌లో ప్రమాణస్వీకారం సందర్భంగా కూడా గబ్బార్డ్ హిందూ పవిత్ర గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేశారు. హవాయ్‌కి చెందిన సినిమాటోగ్రాఫర్ అబ్రహమ్ విలియమ్స్‌ను ఆమె హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు.

# ట్రంప్‌పై గ్రీన్‌లాండ్ ప్రజల కన్నెర్ర




**నూక్:** గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని తరచూ బెదిరింపులకు దిగుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై గ్రీన్‌లాండ్‌వాసులు కన్నెర్ర చేశారు. ట్రంప్ తీరుకు వ్యతిరేకంగా గ్రీన్‌లాండ్ పౌరులు, అధికార, విపక్ష నేతలు ఒక్కటయ్యారు. శనివారం గ్రీన్‌లాండ్ రాజధాని నూక్‌లో యూఎస్ దౌత్య కారాల్యయం ఎదురుగా వందలాది మంది ప్లకార్డులు, జెండాలు పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. త్వరలో ప్రధాని పదవి నుంచి దిగిపోనున్న మ్యూట్ బీ ఇగెడి నిరసన ర్యాలీకి నేతృత్వం వహించగా, ఎన్నికల్లో గెలుపొందిన డెమొక్రటిక్ పార్టీ నాయకుడు జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ ర్యాలీలో పాల్గొనటం గమనార్హం. వీ ఆర్ నాట్ ఫర్ సేల్, మేక్ అమెరికా గో అవే.. అనే సందేశాల్ని నిరసనకారులు జెండాలపై ప్రదర్శించారు. గ్రీన్‌లాండ్‌లోని ఇతర నగరాల్లోనూ ట్రంప్‌నకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు కొనసాగాయి. దీనికంటే ముందు శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండిస్తూ గ్రీన్‌లాండ్ పార్లమెంట్‌లోని ఐదు రాజకీయ పార్టీలు సంయుక్త ప్రకటన ఒకటి విడుదల చేశాయి.



## అభిమానుల ఎదురు చూపులకి పులిస్టాప్ పడింది

### అఫీషియల్‌గా వార్ 2 రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్

ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు.ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ పులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.



## సెంటిమెంట్ కలిసొస్తుందా?


క్వాంటిటీ కన్నా.. క్వాలిటీకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నది మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. దీనివల్ల సినిమాల సంఖ్య తగ్గుతున్నా.. మంచి పాత్రలు ఆమె పరమవుతున్నాయి. రీసెంట్‌గా 'రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్'లో అద్భుతమైన పాత్రలో కనిపించి యూత్‌ని ఓరేంజ్‌లో ఆకట్టుకున్నది అనుపమ. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటించేందుకు ఈ అందాలభామ పచ్చజెండా ఊపేసిందట. ఆ వివరాల్లోకెళ్తే.. శర్వానంద్ కథానాయకుడిగా సంపత్‌నంది ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఆ సినిమాలో కథానాయికగా అనుపమ పరమేశ్వరన్ ఎంపికైంది. ఇటీవలే అనుపమకు దర్శకుడు సంపత్‌నంది కథ కూడా వినిపించారట, తన పాత్ర బాగా నచ్చడంతో అనుపమ ఓకే చెప్పేసిందట. శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన 'శతమానం భవతి' సినిమా ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. మళ్లీ ఇన్నాళ్లకు ఈ జంట కలిసి నటిస్తున్నారు. దీనివల్ల సినిమాపై పాజిటీవ్ వైబ్ క్రియేటవ్వడం ఖాయం.




## కోర్ట్ సినిమా నన్ను గెలిపించింది

'నేను ఈ రోజుదాకా స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీమ్‌ని గెలిపించింది. ప్రేక్షకులు సినిమాను గెలిపించారు. 'కోర్ట్' సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో నేను గర్వంగా ఫీలవుతున్నాను. రానున్న రోజుల్లో 'కోర్ట్' పేరు మారుమ్రోగుతుంది. ఈ సినిమా విజయానికి కారకులైన అందరికీ పేరుపేరున థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని హీరో నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీష్ తెరకెక్కించిన చిత్రం 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. దీప్తి గంటా సహ నిర్మాత. ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో నాని మాట్లాడారు. 'బలగం' తర్వాత తనకు దొరికిన గొప్ప అవకాశం 'కోర్ట్' సినిమా అని హీరో ప్రియదర్శి అన్నారు. పాతికేళ్లుగా మంగపతి లాంటి పాత్రకోసం ఎదురుచూస్తున్నానని, నాని తెలుగు సినిమాకు మరో సూపర్‌స్టార్ కృష్ణ అని నటుడు శివాజీ కొనియాడారు. నాని ప్రొడక్ట్‌ని అని చెప్పుకోడానికి ఒక దర్శకునిగా గర్విస్తానని దర్శకుడు రామ్‌జగదీష్ అన్నారు. ఇంకా నటులు శుభలేఖ సుధాకర్, హర్షవర్ధన్, రోషన్, నటి శ్రీదేవి, సహ నిర్మాత దీప్తి గంట, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

## ఆట కూలీగా రామ్‌చరణ్?



కూలీల గురించి అందరికీ తెలుసు. కష్టపడి చమటోర్చి బ్రతుకుతుంటారు. మరి ఆట కూలీల గురించి ఎందరికి తెలుసు? అసలెవరీ ఆట కూలీ?.. అనే విషయానికొస్తే.. ఐపీఎల్‌లో ఆటగాళ్లను ఎలాగైతే కొనుక్కుంటారో.. అలా కొందర్ని కొనుక్కొని, వాళ్లతో ఆటాడించి, వాళ్లపై బెట్టింగులు కాసి డబ్బు సంపాదించే సంస్కృతి రూరల్‌లో ఉంది. అలా కొనుక్కోబడ్డవాడే 'ఆట కూలి'. ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో రామ్‌చరణ్ ఆట కూలీగా కనిపించనున్నారట. ఇందులో కథ రీత్యా రామ్‌చరణ్ అన్ని ఆటల్లో నిష్ణాతుడై ఉంటాడట. అందుకే.. క్రికెట్, కుస్తీ, కబడ్డీ.. ఇలా అన్ని ఆటలూ ఈ కథలో మిళితమై ఉంటాయట. గ్రాఫిక్స్ జోలికి పోకుండా, గ్రాండియర్‌గా సెట్లేయించేస్తూ ఇప్పటికే కొంతమేర షూట్‌ని బుచ్చిబాబు కానిచ్చేశారట. దానికోసం నిర్మాతలు కూడా భారీగానే ఖర్చు పెడుతున్నారని సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ సినిమాలో దిగ్గజ క్రికెట్ ఆటగాడు మహేంద్రసింగ్ ధోనీ కీలకపాత్ర పోషించనున్నారట. ధోనీకి జనాల్లో ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. నిజంగా ధోనీ ఇందులో భాగమైతే ఈ సినిమా మైలేజీ వేరేలా ఉంటుంది. ఈ ఏడాది చివర్లో సినిమాను రిలీజ్ చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నదట ఈ సినిమా టీమ్. కథానాయికగా జాన్వీ కపూర్ నటిస్తున్న ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంగీతం ఏ.ఆర్.రెహ్మాన్, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, నిర్మాణం: మైత్రీ మూవీమేకర్స్.

# క్రీడా వార్తలు | SPORTS NEWS

## బోణీ కొడతారా?

### ఐపీఎల్‌లో ఇంతవరకూ టైటిల్ నెగ్గని పంజాబ్, ఢిల్లీ

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్‌ది సుదీర్ఘమైన చరిత్ర. టోర్నీ ఆరంభం నుంచి ఉన్న జట్టలో ఈ రెండూ ఉన్నాయి. అయితే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మాదిరిగానే ఢిల్లీ, పంజాబ్ సైతం ఇంకా టైటిల్ బోణీ కొట్టలేదు. 17 సీజన్లుగా ఊరిస్తూ వస్తున్న ఐపీఎల్ ట్రోఫీని 18వ సీజన్‌లో అయినా అందుకోవాలని ఇరుజట్లూ ఉవ్విళ్లూరుతున్నాయి. కొత్త కెప్టెన్లు, స్టార్ ప్లేయర్లు, సమర్థమైన హెడ్‌కోచ్‌ల మార్గదర్శకత్వంలో ఆడనున్న ఢిల్లీ, పంజాబ్ 18వ ప్రయత్నంలో అయినా సఫలమవుతాయా? ఈ జట్ల టైటిల్ నిరీక్షణ 2025లో అయినా తీరుతుందా?**




ఐపీఎల్ ఆరంభ సీజన్ (2008) నుంచి ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు టైటిల్ మాత్రం 17 ఏండ్లుగా అందని ద్రాక్షే అవుతోంది. ఢిల్లీ డేర్ డెవిల్స్‌గా ఆరంభమైన ఆ జట్టు ప్రస్థానం.. కొన్నేండ్ల తర్వాత తమ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చుకుని జయాపజయాలతో సంబంధం లేకుండా అభిమాన గణాన్ని సొంతం చేసుకుంది. పేరు మారినా.. పేరు మోసిన సారథులు, నాణ్యమైన ఆటగాళ్లు, మెరుగైన హెడ్‌కోచ్‌లు.. ఇలా ఎంతమంది మారుతున్నా క్యాపిటల్స్ రాత మారడం లేదు. 2020లో ఫైనల్ చేరడమే ఇప్పటి దాకా ఆ జట్టు అత్యుత్తమ ప్రదర్శన. గత మూడు సీజన్లలో అయితే లీగ్ దశలోనే వెనుదిరిగింది. వీరేంద్ర సెహ్వాగ్, కెవిన్ పీటర్సన్, గౌతం గంభీర్, జహీర్ ఖాన్, మహేళ జయవర్దనే వంటి దిగ్గజ సారథులతో పాటు వర్ధమాన క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్‌కు సాధ్యం కానిది కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ వల్ల అవుతుందా? బాపు (అక్షర్ ముద్దు పేరు) క్యాపిటల్స్ ఆశలను నెరవేరుస్తాడా? అనేది మరికొద్దిరోజుల్లో తేలనుంది.

**ఈసారి పటిష్టంగానే..**

వేలంలో తమ సారథి పంత్‌ను వదులుకుని మరీ జట్టు ప్రక్షాళన చేపట్టిన ఢిల్లీ ఈసారి బ్యాటింగ్‌లో పటిష్టంగానే కనిపిస్తోంది. గత సీజన్‌లో మెరుపులు మెరిపించిన ఆస్ట్రేలియా కుర్రాడు జేక్ ఫ్రేసర్ మెక్‌గర్క్ ఈ సీజన్‌లో వెటరన్ బ్యాటర్ ఫాఫ్ డుప్లెసిస్‌తో ఓపెనింగ్ చేసే అవకాశముంది. తమదైన రోజున ఈ ద్వయం ప్రత్యర్థులకు చుక్కలు చూపించగలదు. ఇక గత ఆరు సీజన్లలో 500కు పైగా స్కోర్లు చేస్తూ నిలకడకు నిలువుటద్దంలా ఉన్న కేఎల్ రాహుల్ కూడా ఢిల్లీకి ఆడనుండటం ఆ జట్టు బ్యాటింగ్ లైనప్‌ను మరింత పటిష్టపరుస్తోంది. ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పొరెల్‌తో పాటు సారథి అక్షర్ మెరుపులు ఢిల్లీ బ్యాటింగ్‌కు అదనపు ఆకర్షణ. గత సీజన్‌లో పంజాబ్‌కు ఆఖర్లో అనూహ్య విజయాలు అందించిన అశుతోశ్ శర్మ కూడా ఈసారి ఢిల్లీకి ఆడనుండగా అతడు ఫినిషర్ పాత్ర పోషించగలడు. దేశవాళీ టీ20 స్టార్ సమీర్ రిజ్వి సైతం ఈ సీజన్‌లో ఢిల్లీకే ఆడుతుండటంతో బ్యాటింగ్ విభాగంలో ఢిల్లీ పటిష్టంగా కనిపిస్తోంది. బ్యాట్‌తో పాటు బంతితోనూ ఢిల్లీ బలోపేతంగానే ఉంది. ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌ను వేలంలో రూ. 11.75 కోట్లకు దక్కించుకున్న ఢిల్లీ.. అతడిపై భారీ ఆశలే పెట్టుకుంది. అతడికి అండగా యార్కర్ల నట్టూ (నటరాజన్), మోహిత్ శర్మ, ముకేశ్ కుమార్ ఉన్నారు. డెత్ ఓవర్లలో ఈ త్రయం కీలకం కానున్నారు. స్పిన్ భారాన్ని అక్షర్, కుల్‌దీప్ మోయనున్నారు. అయితే సిసలైన పేస్ ఆల్‌రౌండర్లు లేకపోవడం ఢిల్లీకి పెద్ద లోటు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌ను మినహాయిస్తే ఆ జట్టులో ఆ లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. కొత్త కోచ్ హేమాంగ్ బదానీ, మెంటార్ పీటర్సన్ మార్గనిర్దేశకత్వంలో ఢిల్లీ తమ ట్రోఫీ కలలను ఏ మేరకు నెరవేర్చుకుంటుందన్నది ఆసక్తికరం. ఐపీఎల్‌లో ఇప్పటిదాకా 17 సీజన్లు జరిగితే 17 సార్లూ సారథులను మార్చిన జట్టు ఏదైనా ఉందా? అంటే అది కచ్చితంగా పంజాబ్ కింగ్స్ మాత్రమే. సీజన్ మారిన ప్రతీసారి (ఒక్కోసారి సీజన్ మధ్యలోనే) ఆ జట్టు కెప్టెన్ మారడం ఆనవాయితీగా వస్తోంది. యువరాజ్, సంగక్కర, గిల్‌క్రిస్ట్, బెయిలీ, మ్యాక్స్‌వెల్, అశ్విన్, కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, శిఖర్ ధావన్.. ఇలా 17 మంది సారథులు మారారు. తాజాగా 18వ సీజన్‌లో పంజాబ్‌కు కొత్త కెప్టెన్ వచ్చాడు. పదేండ్ల విరామం తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నిరుడు ట్రోఫీని అందించిన శ్రేయస్.. ఈసారి పంజాబ్‌ను నడిపించనున్నాడు. తాను ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడేప్పుడు పనిచేసిన హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ అండగా తమ టైటిల్ ఆశలను శ్రేయస్ నెరవేర్చుతాడని పంజాబ్ భావిస్తోంది. శ్రేయస్ కోసం వేలంలో మిగిలిన ఫ్రాంచైజీలతో పోటీపడి మరీ రికార్డు స్థాయిలో రూ. 26.75 కోట్ల (ఈ లీగ్‌లో రెండో అత్యధిక ధర)కు దక్కించుకున్న పంజాబ్ ఆశలను అయ్యర్ తీర్చుతాడా? పంజాబ్‌ను 'కింగ్'గా నిలబెడుతాడా? సీజన్ మారినా తన సారథ్యానికి డోకా లేదని నిరూపించుకుంటాడా?

### ఆల్‌రౌండర్ల మయం

మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మార్కో యాన్సెన్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్.. మ్యాచ్‌ను ఎలాంటి పరిస్థితుల్లో అయినా మలుపు తిప్పగల ఆల్‌రౌండర్లు పంజాబ్ సొంతం. లీగ్‌లో ఎవరికీ లేని ఆల్‌రౌండర్ల బలం పంజాబ్‌కు ఉంది. అయితే ఫైనల్ లెవన్‌కు వచ్చేసరికి ఎవరిని ఎంచుకోవాలి? ఎవరిని బెంచ్‌పై కూర్చోబెట్టాలన్నది మాత్రం పంజాబ్‌కు తలనొప్పే. ధావన్‌ను పక్కనబెట్టేయడంతో ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఓపెనింగ్ కాంబినేషన్ కొత్త సమస్యగా మారింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ఎవరు ఆరంభిస్తారన్నది ఆసక్తికరం. పైన పేర్కొన్న ఆల్‌రౌండర్ల జాబితాలో చాలామంది ఫినిషర్లే. ఓపెనింగ్ సమస్య తప్పితే టాపార్డర్, మిడిలార్డర్‌లో ఆ జట్టు బ్యాటింగ్ అత్యంత పటిష్టంగా ఉంది. శశాంక్ సింగ్, నెహల్ వధేరా రూపంలో పంజాబ్‌కు అద్భుతమైన ఫినిషర్లు ఉన్నారు. శ్రేయస్ జట్టును నడిపించడంతో పాటు బ్యాట్‌తోనూ అదరగొడితే ప్రత్యర్థులకు తిప్పలు తప్పవు. ఇక బౌలింగ్ విషయానికొస్తే టీ20లలో అంచనాలకు మించి రాణిస్తున్న అర్ష్‌దీప్ సింగ్ ఆ జట్టు ప్రధాన బలం. అతడితో కొత్త బంతిని ఎవరు పంచుకుంటారనేది ఆసక్తికరం. అర్ష్‌దీప్ మినహా నమ్మదగ్గ పేసర్ల కొరత పంజాబ్‌కు లోటే. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా ఉన్న యుజ్వేం ద్ర చాహల్ ఈసారి పంజాబ్‌తో ఆడనుండటం ఆ జట్టుకు లాభించేదే. ముల్లాన్‌పూర్‌తో పాటు ధర్మశాలలో మ్యాచ్‌లు ఆడనున్న కింగ్స్.. ఓవర్‌సీస్ ప్లేయర్లపై ఎక్కువగా ఆధారపడ్డా కష్టమే. విదేశీ ఆటగాళ్ల బెంచ్ బలంగా ఉన్నప్పటికీ తు ది జట్టులో ఉండేది నలుగురే. అయితే దేశవాళీల్లో మంచి రికార్డు కలిగిన ఆటగాళ్లలో శశాంక్ మినహా పంజాబ్‌కు ప్రత్యామ్నాయం లేకపోవడం ఆ జట్టుకు భారీ ఎదురుదెబ్బ.




## ఇండియాదే ఇంటర్నేషనల్ మాస్టర్స్ టైటిల్

### ఫైనల్‌లో వెస్టిండీస్‌పై గెలుపు

**రాయ్‌పూర్ :** మాజీ క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 తొలి సీజన్ టైటిల్‌ను సచిన్ టెండూల్కర్ సారథ్యంలోని ఇండియా మాస్టర్స్ గెలుచుకుంది. వెస్టిండీస్ మాస్టర్స్‌తో రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఫైనల్ పోరులో ఇండియా.. 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన బ్రియాన్ లారా సారథ్యంలోని వెస్టిండీస్.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 148 పరుగులకే పరిమితమైంది. సిమ్మన్స్ (57) టాప్ స్కోరర్ కాగా డ్వేన్ స్మిత్ (45) రాణించాడు. లక్ష్యాన్ని ఇండియా.. 17.1 ఓవర్లలోనే ఛేదించింది. వికెట్ కీపర్ బ్యాటర్ అంబటి రాయుడు (50 బంతుల్లో 74, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సచిన్ (18 బంతుల్లో 25, 2 ఫోర్లు, 1 సిక్స్) తనదైన ట్రేడ్‌మార్క్ షాట్లతో అభిమానులను అలరించాడు. యువరాజ్ (13 నాటౌట్), బిన్నీ (16 నాటౌట్) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

## కివీస్‌దే తొలి టీ20

### పాక్‌కు ఘోర పరాభవం




**క్రిస్ట్‌చర్చ్:** ఇటీవలే స్వదేశంలో ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలో దారుణ వైఫల్యం తర్వాత జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసి సారథిని మార్చినా పాకిస్థాన్ ఆటతీరులో మార్పు రాలేదు. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ఆ జట్టు.. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఘోర పరాభవంతో ప్రారంభించింది. క్రిస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన మొదటి టీ20లో పాక్ 9 వికెట్ల తేడాతో ఓడింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. 18.4 ఓవర్లలో 91 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లిద్దరూ డకౌట్ అవగా ఆరుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. మిడిలార్డర్ బ్యాటర్ ఖుష్‌దిల్ (32) ఆదుకోవడంతో పాక్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. కొత్త కెప్టెన్ సల్మాన్ అలీ అఘా (18) విఫలమయ్యాడు. కివీస్ బౌలర్లు జాకబ్ డఫ్ఫీ (4/14), జెమీసన్ (3/8) ధాటికి పాక్ బ్యాటింగ్ లైనప్ కుదేలైంది. అనంతరం ఛేదనను కివీస్ 10.1 ఓవర్లలోనే దంచేసింది. సీఫర్ట్ (44), ఫిన్ అలెన్ (29 నాటౌట్) వేగంగా ఆడారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

మహా పత్రిక

తెలుగు

మంగళవారం, హైదరాబాద్ | 18-03-2025 | జిల్లా పేపర్ | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM




## మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర

- నేడు అధిక పురుగు మందుల వినియోగం
- మనిషి శారీరక, మానసిక వికాసం పై ప్రభావం



డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్

**రంగారెడ్డి జిల్లా, మహా :** మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. నేడు అధిక పురుగు మందుల వినియోగం వల్ల కూరగాయలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. తద్వారా అనేక దుష్ఫలితాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకే ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసర్చ్ సెంటర్ లో 21రోజుల పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానసిక మరియు పోషకాహార నాణ్యతలు, వ్యక్తి వికాసం పై ఉండే ప్రభావం అన్న అంశంపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఇంటిలోనూ మానసిక సమస్యలు వస్తున్నాయని రిజిస్ట్రార్ అన్నారు. అలాగే ఉబకాయం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఈ తరుణంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు చాలా ఉపయోగం అని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వ్యవసాయదారుల్లో సుమారు 68 శాతం సన్న, చిన్నకారు రైతులేనని ఈ కార్యక్రమం గెస్ట్ ఆఫ్ హానర్, పిజెటిఏయు ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ టి. శశికళ అన్నారు. ఆ కుటుంబాల్లోనే పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. అటువంటి వారికి కౌన్సెలింగ్ చాలా అవసరం అని శశికళ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న వారందరికీ రిజిస్ట్రార్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిజెటిఏయు కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి, క్యాఫ్ట్ సంచాలకులు డాక్టర్ టి. సుప్రజ, కోర్సు నిర్వహణ బాధ్యులు డాక్టర్ పి. శ్రీదేవి, డాక్టర్ పి. జానకి శ్రీనాథ్, డాక్టర్ జి. స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ హాల్ లో జరిగింది.



## ఆశాలకు 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**రంగారెడ్డి జిల్లా, మహా:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు 18 లక్షలు వేతనం నిర్ణయించి ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా గ్రామాల్లో పేదలకు ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశాలకు ఉద్యోగ భద్రత లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఆశాలకు 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి మరణించిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులు 50 వేలు ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి. బడ్జెట్ సమావేశాలు ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్వచ్ఛ్ సర్వేక్షన్ లో నగరపాలక సంస్థ కు మొదటి ర్యాంకు వచ్చేలా కృషి చెయ్యాలి

ప్రజలను బాగస్వాములను చేయాలి - కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు





**కరీంనగర్, మహా :** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో సోమవారం రోజు మెప్మా ఎస్ హెచ్ జీ మహిళా సంఘ సభ్యులు, సిపోలు, సానిటేషన్ జవానులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పరిశుభ్రతతో పాటు తడి, పొడి చెత్త సెగ్రిగేషన్, సిటీజన్ ఫీడ్ బ్యాక్, ఎస్ ఎల్ బి ఇన్ స్పెక్షన్, డీఆర్ సీసీ, ఆర్ ఆర్ ఆర్ సెంటర్ల నిర్వహణ, డోర్ టూ డోర్ కలెక్షన్, మరుగు దొడ్ల నిర్వాహణ తదితర అంశాల పై చర్చించి దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై సలహాలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... ఎస్ హెజ్ జీ సమైఖ్యా సంఘాల సభ్యులు, ఆర్పీలు డివిజన్ వారిగా ప్రతి ఇంటిని సందర్శించి. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ ఆప్ ద్వారా స్మార్ట్ ఫోన్ లో సిటీజన్ ఫీడ్ బ్యాక్ చేయిస్తూ, సెగ్రిగేషన్ ప్రక్రియ మరియు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల పై ప్రజలను పూర్తి స్థాయిలో అవగాహన పర్చాలని ఆదేశించారు. పారిశుధ్య జవానులు ప్రతి రోజు డోర్ టూ డోర్ కలెక్షన్ చేయడంతో పాటు ఇంటి వద్దనే చెత్త వేరు చేసేలా ఇంటి యజమానులను అవగాహన చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోలలో చెత్త వేరు చేయబడి డీఆర్ సీసీ సెంటర్ మరియు ట్రిబులార్ సెంటర్లకు తరలించేలా చర్యలు తీస్కోవాలని కోరారు. అన్ని డివిజన్ ల నుండి చెత్త వేరు చేసి సెంటర్లకు రావాలన్నారు. వీలైనంత వరకు చెత్త డంపు యార్డుకు వెల్లకుండ చర్యలు తీసుకోవాలని జవానులను ఆదేశించారు. డివిజన్ లలో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన డీఆర్ సీసీ లు, ట్రిబులార్ సెంటర్ల నిర్వాహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రతి ట్రిబులార్, డీఆర్ సీసీ సెంటర్ల వద్ద లాగ్ బుక్ పాటించి...వచ్చే మెటిరియల్ వివరాలను పొందు పరిచేలా చూడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే రేపటి నుండి ప్రారంభం అవుతుంది కాబట్టి స్వచ్ఛ సర్వేక్షన్ పరంగా చేపట్టాల్సిన అన్ని పారామీటర్స్ కార్యక్రమాల పై జవానులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సర్వే వారు చేసి ఎస్ ఎల్ బి ఇన్ స్పెక్షన్ లో ఉన్న ప్రశ్నావళి ప్రకారం ప్రతి ఇంట్లో తడి చెత్త పొడి చెత్త డబ్బాలు వేరు వేరుగా ఉండాలని అందులో రోజు ఉత్పత్తి అయ్యే చెత్త సెగ్రిగేషన్ చేసి ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటో మరియు రిక్షా వెళ్లి చెత్తను సేకరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇన్ స్పెక్షన్ లో సర్వే అధికారులు వేసే ప్రశ్నావలికి ప్రజలను పూర్తి స్థాయిలో అవగాహన చేయాలని కోరారు. ప్రతి రోజు నగరంలో స్వీపింగ్ జరిగేలా చర్యలు తీస్కుంటునే... లిట్టర్ బిన్స్, డంపర్ బిన్స్ ఏర్పాటు చేసిన చోట పరిశుభ్రతను పాటించాలని కోరారు. ప్రధానంగా కమర్షియల్ ప్రాంతాల్లో ఉదయం సాయత్రం స్వీపింగ్ చేయాలన్నారు. నగర వ్యాప్తంగా ఎక్కడ అపరిశుభ్ర లేకుండ జవానులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నా మరుగు దొడ్లతొ పాటు నగరంలోని నిర్మాణం చేసిన ప్రజా మరుగు దొడ్ల నిర్వాహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే 3 నెలల పాటు కొనసాగుతుందని... నగర పరిశుభ్రత విషయంలో జవానులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. 21 వ తేదీన జరిగే బల్క్ వేస్టు ఎక్స్ పో సమావేశానికి హోటల్స్ రెస్టారెంట్స్ వారు పాల్గొనేలా జవానులు చర్యలు తీస్కోవాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో పూర్తి స్థాయిలో ప్రజలను భాగ స్వామ్యం చేసి... ప్రతి విషయంలో వారికి అవగాహన కల్పించి... మెరుగైన ర్యాంకు వచ్చేలా కృషి చేయాలన్నారు. నగర ప్రజలు ప్రతి ఒక్కరు స్వచ్ఛ సర్వేక్షన్ లో బాగస్వాములై నగర స్వచ్ఛత కు సహకరించాలని కోరారు. చెత్తను తడి పొడిగా వేరు చేసిన తర్వతే నగరపాలక సంస్థ స్వచ్ఛ ఆటో ల కార్మీకులకు అందించాలని సూచించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా :** ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి 6, విద్య శాఖ 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి లో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాట్లు తదితర అంశాల పై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలి

**మహేశ్వరం, మహా :** నేడు మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో జరిగే అఖిల పక్ష జేఏసీ సభను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి అన్నారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని, మహేశ్వరాన్ని అభివృద్ధి పదంలో నడపాలని నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ భవనంలో, నిర్వహించనున్న సమావేశానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఉదయం జరిగే సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ సూచనలు, సలహాలను తెలిపి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సామాజిక న్యాయానికి కేరాఫ్ గా తెలంగాణ

- శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్



**రంగారెడ్డి జిల్లా ,మహా :** విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పెంచడానికి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడం చారిత్రత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ లోని బడుగు బలహీన వర్గాలు ఈ రోజును చారిత్రాత్మక దినంగా జరుపుకుంటారని బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంతో.. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందనే సత్యం నిరూపితమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీకీ కట్టుబడి కులగణన చేపట్టి ఆ రిపోర్టు ఆధారంగా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దానిని అమోదింపజేయడం జరిగిందని అన్నారు. రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో పెట్టేలా కేంద్రం పై ఒత్తిడి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాలు పక్కన పెట్టి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు అమలు ద్వారా సామాజిక న్యాయానికి కేరాఫ్ గా తెలంగాణ రాష్ట్రము నిలుస్తుందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. దేశ వ్యాప్త కులగణనకు వెంటనే శ్రీకారం చుట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం





జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

**ములుగు,మహా :** మార్చి 21వ తేదీ నుంచి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని, అందుకు గాను జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 21పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 3,134మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. 21చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించగా సుమారు 170మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని, ఈ విద్యాసంవత్సరం నూతనంగా విద్యార్థులకు 24పేజీల ఆన్సర్ బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని, ఫిజిక్స్, బయాలజీ పరీక్షలకు 12పేజీల బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకి వార్షిక పరీక్షా సమయంలో అందించే ఓఎంఆర్ షీట్ పై అవగాహన కోసం ప్రీఫైనల్ సమయంలో 2పరీక్షలకు ఓఎంఆర్ షీట్ అందజేసి అభ్యాసం చేయించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచామని, ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయానికి గంట ముందు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు గంటముందే చేరుకోవాలన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో







**వరంగల్, మహా :** వరంగల్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేటలో పర్యటించి హాస్పిటల్ లో ఉన్న తాగునీటి సమస్యపై తెలుసుకోవడం జరిగింది. ఓపి పేషెంట్ల కొరకు నిర్మించిన ఆర్ ఓ ఆర్ లో ప్రతిరోజు మున్సిపాలిటి విభాగం నుండి వాటర్ ట్యాంకర్ తెప్పించి ప్రజలకు అందించడం జరుగుతున్నది ,మరియు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలను తీర్చడానికి వాటర్ ప్లాంట్ ఫామ్ నిర్మించి నూతన వాటర్ ట్యాంక్ ను సిద్ధం చేయడం జరిగింది. త్వరలో ఈ ట్యాంక్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీటిని నిరంతరము అందించడానికి ప్రయత్నాలు జరుగుచున్నది. వాస్తవానికి ఇక్కడ. ఎలాంటి నీటి సమస్య సమస్య లేదు సిబ్బందికి మరియు వార్డులోని పేషెంట్లకు బోర్వెల్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని బోర్వెల్ సరియైన నీటిని అందించలేక ఉండడం వలన దానిని మరమ్మత్తులు చేసి నిరంతరం నీటిని అందించడానికి ప్రయత్నం జరుగుతున్నది. ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగును అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. అనంతరం వార్డులను సందర్శించి పేషెంట్లను నీటి సమస్య గురించి తెలుసుకోవడం జరిగినది పేషెంట్లు కూడా సంతృప్తిని వ్యక్తం చేసినారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు కు సూపరింటెంట్ డాక్టర్ రామ్మూర్తి నీటి సమస్యను పరిష్కారం చేస్తామని మరియు డ్యూటీ డాక్టర్లు సిబ్బంది వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని దానికి సంబంధించిన వారి పేర్లతో సూచించిన నోటీసు బోర్డు కూడా అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు , సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**ములుగు, మహా :** వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 19ఫిర్యాదులు సమర్పించారు. వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చాయి. భూసమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల అండదండలతో ముఖ్యమంత్రి స్థాయికి

- మాదిగలను విస్మరించడం మోసం చేసినట్లే
- మండల కేంద్రంలో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు



**రంగారెడ్డి జిల్లా, మహా :** తలకొండపల్లిలో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులకు పూలమాల వేసిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ పెరుమళ్ళ జోతయ్య దీక్షకు మద్దతు తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు దీక్షలు విరమించ ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ దీక్షకు హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న నిరసన దీక్షలను రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండల కేంద్రం, బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కొప్పు యాదయ్య మాదిగ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో, అసెంబ్లీ సాక్షిగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలోనే షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగల ఆకాంక్షను నెరవేరుస్తామని ప్రకటించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రూప్ 1,2,3,4, డీఎస్సీ, హెచ్ డబ్ల్యు ఓ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్లలో ఉద్యోగాల నోటిఫికేషన్ ప్రకటించినప్పటికీ కూడా అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి షెడ్యూల్ కులాలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఆహామీని విస్మరించి నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను మరోసారి మోసం చేయడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అమరవరపు భిక్షం మరణం కుటుంబానికి తీరని లోటు



**హుజూర్ నగర్, మహా:** లక్కవరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అమరవరపు బిక్షం అనారోగ్యంతో మరణించడం జరిగింది.చమకూరి మధు,గురుపాదం భిక్షం పార్థివ దేహానికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన ఖర్చుల నిమిత్తం 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిక్షం మరణం కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు వారితోపాటుగా చవగాని సైదులు, మేరిగ రామయ్య కొత్తపల్లి జార్జి, రణపంగు సంసోన్, కస్తాల శాంతయ్య, కస్తాల సుందర్ రావు, జగన్నాథం,అరవింద్, మహేష్, ప్రసాద్, కనకయ్య, సైదులు తదితరులు నివాళులర్పించారు.

## మొబైల్ అంగన్వాడీ సెంటర్ల ఆలోచన మానుకోవాలి



**రంగారెడ్డి జిల్లా, మహా :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం 48 గంటల మహా ధర్నాను నిర్వహించారు. ఐసిడిఎసు నిర్వర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడీ సెంటర్ను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, సోమవారం రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు, వంటావార్పు కార్యక్రమంతో 48 గంటల నిరసన ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్,సిఐటియు అధ్యక్షులు రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవితా రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ... అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని కోరారు. దేశంతో పాటు మన రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ కాలంలో ఐసిడిఎస్ సేవలు అనేక మన్ననలు పొందాయి. ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని, ఇందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ను పర్మినెంట్ చేయాలని, అనేక సంస్థలు మరియు సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు తెలియజేశాయి. ఈ అంశాలను పరిశీలించి పరిష్కారం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించడం లేదు. పైగా పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కల్గించే ఐసిడిఎస్ ప్రైవేటీకరణ నిర్ణయాలు అనేకం చేసింది. ఇలాంటి పరిస్థితిలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూడటం అన్యాయం. ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలకు పోటీగా 3 6సం॥ల పిల్లలతో పిఎం శ్రీ పథకం క్రింద



ప్రీ ప్రైమరీ (ఎలిమెంటరీ) కేంద్రాలను 28 జిల్లాల్లో 66 కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదు. దీంతోపాటు రాష్ట్రంలో మొబైల్ అంగన్వాడీ సేవల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తెస్తున్నది. ఇదికూడా ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే చర్యలే. దీనివల్ల అంగన్వాడీ కేంద్రం, కేంద్రంలో టీచర్, హెల్పర్ అందించే సేవలు ప్రజలకు దూరమవుతాయి.